శుభోదయం
సోమవారం - 20 - జనవరి - 2025

## ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా మహాకుంభ మేళా

మొదటి పేజీ తరువాయి

వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని.. అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైందని.. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులకు తలవంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి.. పటిష్ఠం చేస్తుందన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అలాగే, అయోధ్య రామమందిరం వార్షికోత్సవంపై వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఈ నెల చివరి ఆదివారం రోజున రిపబ్లిక్ డే నేపథ్యంలో మూడో ఆదివారం రోజున మన్ కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారమైంది.

## గాజా ఒప్పందం ఆలస్యం!.. హమాస్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్!

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి, రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి మాట్లాడుతూ..హమాస్ చెరలో బంధీలుగా ఉన్న 33 మంది బంధీల జాబితా విడుదల కాలేదు. బంధీల జాబితా మాకు చేరే వరకు కాల్పులు కొనసాగుతాయని చెప్పారు. ఆదివారం ఉదయం నాటికి కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తన వద్ద ఉన్న బంధీల జాబితాను విడుదల చేయాలి. కానీ అలా చేయలేదు. ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరిస్తోంది. హమాస్ ఇచ్చిన మాటకు కట్టుబడే వరకు కాల్పుల విరమణ అమలులోకి రాదు అని' హగరీ చెప్పారంటూ ఓ ఇజ్రాయెల్ సైన్య అధికారి వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అంతకు ముందు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం కాల్పుల విరమణపై కీలక వ్యాఖ్యలు చేశారు. బంధీల జాబితా విడుదల చేయనంత వరకు సైనిక దాడులు కొనసాగుతాయని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు తాము బాధ్యులం కాదని సూచించారు.

గాజాలో శాంతి

పదిహేను నెలలుగా రక్తమోడుతున్న గాజాలో శాంతి నెలకొంది. గత బుధవారం అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్య వర్తిత్వంతో ఇజ్రాయెల్ హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరింది. ఒప్పందంలో భాగంగా.. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 8.30 గంటలకు కాల్పుల విమరణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. కానీ సాంకేతిక అంశాల్ని కారణంగా చూపిస్తూ బంధీల జాబితాను విడుదల చేయడంలో జాప్యం చేసింది. కాగా, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ చెరలో ఉన్న 33 మంది బంధీలను విడుదల చేయాలి. ప్రతిఫలంగా ప్రస్తుతం జైళ్లలో మగ్గుతున్న దాదాపు 2,000 మంది పాలస్తీనియన్లను కూడా ఇజ్రాయెల్ విడుదల చేయనుంది.

## రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి.. హరీశ్‌రావు విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారని నిలదీశారు. రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలిపారు. వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని.. అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాడని హరీశ్‌రావు విమర్శించారు. గతంలో రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేసి, పోలీస్ యాక్ట్ (30 %ూాష్%) పేరుతో జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కారని విమర్శించారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారని అన్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పులు తెస్తున్నారని.. ఆ అప్పులు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్య పెట్టి.. 500 బోనస్ అని మోసం చేసి.. పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదన్న విషయం, కాంగ్రెస్ పాలకులు పూర్తిగా మరిచిపోయినట్లున్నారని హరీశ్‌రావు అన్నారు. రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి అని విజ్ఞప్తి చేశారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదని.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా అందరికీ రుణమాఫీ, రైతు భరోసా, అన్ని పంటలకు 500 బోనస్ హామీలు అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..!!



మొదటి పేజీ తరువాయి

ఇక, దావోస్ కేంద్రంగా పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో రేవంత్ సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ సింగపూర్ పర్యటనలో పలు ఒప్పందాలు చేసుకుంటున్నారు. పెట్టుబడి దారులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థ క్యాపిటల్యాండ్ ముందుకొచ్చింది. దాదాపు ఒక మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్యాండ్ కీలక నిర్ణయం ప్రకటించింది. ప్రీమియం సౌకర్యాలను కోరుకునే బ్లూ-చిప్ కంపెనీలు. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను కొత్త ప్రాజెక్ట్ తీర్చనుంది. క్యాపిటల్ ల్యాండ్ కొత్త ప్రాజెక్ట్, హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహద పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్ సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో ఇదొక మైలురాయిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే మూడు వ్యాపార పార్కులను కాపిటాల్యాండ్ నిర్వహిస్తోంది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ , ఎవాన్స్ హైదరాబాద్, సైబర్ పెర్ల్ ఏర్పాటు చేసిన క్యాపిటల్యాండ్ హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ టెక్ పార్క్ రెండవ దశ పనులు ఈ ఏడాది ప్రారంభమై 2028నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే సింగపూర్ పర్యటనలో భాగంగా ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలో యంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది.

## కాంగ్రెస్ పాలనలో స్ట్రీట్ లైట్స్ కూడా వెలగడం లేదు



మొదటి పేజీ తరువాయి

నగరంలో వీధి లైట్లు వెలగలేక వెలవెల పోతున్నాయి. కింది స్థాయి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. లిక్కర్ మీద వచ్చే డబ్బులు కూడా మళ్లించడం ద్వారా లిక్కర్ కంపెనీలు కూడా రాష్ట్రానికి మద్యం ఇచ్చేదిలేదని చెబుతున్నాయి. బీజేపీపై ప్రజలు నమ్మకం ఉంచారు కాబట్టే ఎనిమిది పార్లమెంట్ స్థానాలను ఇచ్చారు. బీజేపీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్,కాంగ్రెస్‌లకు లేదు.తెలంగాణ అప్పుల కుప్పగా మారడానికి ఈ రెండు పార్టీలే కారణం.ఒక్క అవినీతి మచ్చ లేకుండా మూడు దఫాలుగా మోదీ దేశాన్ని పరిపాలిస్తున్నారు.తెలంగాణ అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి.డబుల్ ఇంజన్ సర్కారు ద్వారానే తెలంగాణకు న్యాయం జరుగుతుంది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణలో పర్యటించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదు. రాజ్యాంగం పేరుతో రాహుల్ గాంధీ పచ్చి అబద్ధాలు,విష ప్రచారాలు చేస్తున్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసింది,అవమాన పరిచింది కాంగ్రెస్ పార్టీ.రాజ్యాంగంపై అనేక కుట్రలు చేసి,అంబేద్కర్‌ను అనేక రకాలుగా అవహేళన చేసిన మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీ.పంచతీర్థ పేరుతో అంబేద్కర్‌ను సగౌరవంగా గౌరవించిన పార్టీ బీజేపీ. తెలంగాణలో బీజేపీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది.రాజ్యాంగం ఏర్పాటు చేసుకొని 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా భారత రాజ్యాంగ గౌరవ ఉత్సవాలను ఏడాది పాటు నిర్వహిస్తున్నాం. ఇంటింటికి వెళ్తాం. రాజ్యాంగంపై కాంగ్రెస్ చేసిన అవహేళన చరిత్రను ప్రజలకు తెలియజేస్తాం.రాజ్యాంగంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను బయట పెడతాం.సేవ్ తెలంగాణ పేరుతో యువత ముందుకు రావాలి'అని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# మోదీ జీ.. వారికి భూమిలిచ్చి ఆదుకోండి

మొదటి పేజీ తరువాయి



ఢిల్లీ ప్రభుత్వ ఉద్యోగులందరికీ నివాసాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. ఇందుకోసం ఒక స్కీమ్‌ను తీసుకొచ్చి, దాని ద్వారా వారికి ఈఎంఐల రూపంలో నగదు చెల్లించే అవకాశం ఇవ్వాలన్నారు. ఆదివారం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కేజ్రీవాల్.. ' ఢిల్లీ ప్రభుత్వానికి భూములు ఇవ్వండి. ఎందకంటే గవర్నమెంట్ ఉద్యోగులు ఇళ్లు నిర్మించుకోవడానికి ఈ భూమిని పంపిణీ చేద్దాం. రాజ్యాంగం ప్రకారం దేశ జాతీయ రాజధాని అయిన ఢిల్లీలో భూ పంపిణీ చేసే అధికారం అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఈ అంశం కేంద్రం చేతుల్లో ఉంది. అందుకే ప్రధాని మోదీకి లేఖ రాశాను' అని పేర్కొన్నారు. ఢిల్లీలోని పారిశుద్ధ్య కార్మికులు గురించి కూడా లేఖలో మోదీకి కి వివరించినట్లు కేజ్రీవాల్ తెలిపారు. ' ఎన్‌డీఎంసీ, ఎంసీడీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నివాసం ఏర్పాటు చేయడం ఎంతో అవసరం. వారికి రాయితీలు కల్పించి తక్కువ రేట్లకు భూమిని ఇస్తే వారు గృహాలను ఏర్పాటు చేసుకుంటారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వీరిది కీలక పాత్ర. వారు నగరానికి బ్యాక్‌బోన్ వీరు భూమి కోసం తీసుకున్న రుణాన్ని నెలవారీ పద్ధతుల్లో తిరిగి చెల్లించే విధంగా స్కీమ్ తీసుకురండి. వారు ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన వాటిల్లో నివాసం ఉంటున్నారు. అవి తాత్కాలికమే. రిటైర్మెంట్ అయిన తర్వాత వారు ఆ గృహాలను వదిలేయాల్సిన పరిస్థితి ఉంది. శానిటేషన్ కార్మికులు వేరే ఇళ్లు కొనుక్కోవాలన్నా, ఢిల్లీ వంటి మహా నగరంలో అద్దెకు ఉండాలన్నాఅది భరించలేనంతగా ఉంది. అలా కాకుండా వారికి భూమిని ప్రభుత్వమే ఇచ్చి ప్రోత్సహం ఇస్తే వారికి ఎంతో మేలు చేసిన వారిగా మిగిలిపోతాం' అని లేఖలో పేర్కొన్నట్లు కేజ్రీవాల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలిపారు. ఇటీవల జాట్స్ కమ్యూనిటీని ఓబీసీల్లో చేర్చాలనే డిమాండ్‌ను ప్రధాని మోదీ దృష్టి తీసుకొచ్చారు కేజ్రీవాల్. జాట్స్ కమ్యూనిటీని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ఓబీసీ జాబితాలో చేర్చాం. కానీ కేంద్ర ప్రభుత్వం జాబితాలో వారిని ఇంకా ఓబీసీ జాబితాలో చేర్చలేదు. ఒకవేళ ఇలా చేస్తే రాజస్తాన్ నుంచే వచ్చే జాట్స్ ఢిల్లీ యూనివర్శటీల్లో అడ్మిషన్లు పొందడంతో పాటు, ఎయిమ్స్‌లో జాబ్స్‌కూ పొందవచ్చు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని అన్ని సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉంచితే, గత రెండు పర్యాయాలుగా ఢిల్లీలోఆప్ అధికారాన్ని చేపట్టింది. 2013 నుంచి ఇప్పటివరకూ ఆప్ ఢిల్లీలో అధికారంలో ఉంది. అయితే ఈసారి ఎలాగైనా ఢిల్లీ పగ్గాల్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని బీజేపీ గట్టిగా ప్రయత్నిస్తోంది. ఆప్‌కు ధీటుగా ప్రచారాన్నిసాగిస్తూ బీజేపీ సైతం దూసుకుపోతోంది. ఎన్నికల ఫలితం ఎలా ఉన్నా వీరిద్దరి ప్రచారం నువ్వా-నేనా అన్నట్లు సాగుతోంది. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# జగన్ పై అమిత్ షా ఆరా

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి చంద్రబాబు తన నివాసం లో అమిత్ షాకు విందు ఇచ్చారు. ఈ సమయంలో చంద్రబాబుతో అమిత్ షా అనేక అంశాల పైన చర్చించారు. జగన్ గురించి ఆరా తీసినట్లు తెలుస్తోంది. చంద్రబాబు నివాసం నుంచి ఇంద్రకీలాద్రి కనిపిస్తుండటం పైన అమిత్ షా ఆసక్తిగా గమనించారు. అదే సమయంలో జగన్ నివాసాలు.. రుషికొండ నిర్మాణం గురించి చర్చకు వచ్చింది. బెంగళూరులో జగన్ నివాసం గురించి లోకేష్ వివరించారు. జగన్ ప్రజల్లో తిరుగుతున్నారా అంటూ షా ప్రశ్నించారు. అందుకు బదులుగా ఎక్కువగా బెంగళూరులోనే ఉంటూ, అప్పుడప్పుడూ వచ్చి ప్రకటనలు మాత్రం ఇస్తున్నారని లోకేశ్ వివరించారు. సమస్యల ప్రస్తావన అంతరాష్ట్ర నదీ జలాల సమస్యలు ఉన్నాయా అని అమిత్ షా ప్రశ్నించారు. దీనికి స్పందనగా ప్రస్తుతానికి అలాంటివి ఏమీ లేవని.. కానీ, కృష్ణానదికి సంబంధించే వివాదాలు తలెత్తే అవకాశం ఉందని సీఎం వివరించినట్లు తెలిసింది. ఎన్టీఆర్ కు భారత రత్న గురించి చర్చకు వచ్చిన సమయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఎన్నాళ్లు పనిచేశా రని అమిత్‌షా ఆరా తీశారు. కాంగ్రెస్‌కు తరుచూ ముఖ్యమంత్రులను మార్చే సంస్కృతి ఉంది కదా అలాంటప్పుడు ఇక్కడ ఎక్కువకాలం ఎవరు పనిచేశారని అడగ్గా కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్కువ కాలం పనిచేయగా ఆ తర్వాత రాజశేఖర్‌రెడ్డి ఆరేళ్లు సీఎంగా ఉన్నారని చంద్రబాబు బదులిచ్చారు. నియోజకవర్గాల పెంపు ఇదే సమయంలో ఎన్డీఏ పార్టీల సమన్వయం.. జమిలి ఎన్నికల గురించి వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక..మహిళా రిజర్వేషన్ల అమలు.. పార్లమెంట్ స్థానాల పెంపు గురించి చర్చించారు. కాగా, ఏపీ పునర్విభజన చట్టం మేరకు ఏపీలో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ స్థానాల సంఖ్య 175 నుంచి 225 కి పెంచాల్సి ఉంది. దీంతో..దీని పైన ఎలా ముందుకు వెళ్లాలనే అంశం పైన చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాల పైన చర్చకు వచ్చిందని.. ఏపీలో తరహాలోనే తెలంగాణలో నూ కూటమి కొనసాగింపు పైన ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కాగా, త్వరలోనే ఢిల్లీలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

# అమిత్ షా అన్ని అంశాల్లో వినూత్నంగా ఆలోచిస్తారన్న చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. హోం మంత్రి అమిత్ షా సారథ్యంలో దేశంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని అన్నారు. అన్ని అంశాల్లోనూ అమిత్ షా వినూత్నంగా ఆలోచిస్తారని, ఏపీ పునర్ నిర్మాణం విషయంలోనూ కొత్తగా ఆలోచించాలని అమిత్ షా సూచించారని వెల్లడించారు. "భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్నిసార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు" అని వివరించారు. ఇక, గత ఎన్నికల్లో 93 శాతం స్ట్రయిక్ రేట్ తో ఏపీలో ఘనవిజయం సాధించామని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఏపీ అప్పు రూ.10 లక్షల కోట్లు ఉందన్నారు. ఎన్నికల సమయానికే ఏపీ వెంటిలేటర్ పై ఉందని అన్నారు. కేంద్రం ఆక్సిజన్ అందించడంతో ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడిందని, అందుకు కేంద్రం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. అయితే, ఏపీవెంటిలేటర్ స్థితి నుంచి బయటపడినా, ఇంకా పేషెంట్ గానే ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని, ప్రస్తుతం పనులు కొనసాగు తున్నాయని వెల్లడించారు. కేంద్రం మార్గదర్శకత్వంలో పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతుతో 2027 ఏప్రిల్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇక, తీవ్ర ఒడిదుడుకుల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీతో ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారని చంద్రబాబు కొనియాడారు. ఇటీవల విశాఖ రైల్వే జోన్ కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలని ఆకాంక్షించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రధాని మోదీ కలను సాకారం చేసేందుకు అందరం కృషి చేస్తున్నామని, ఏపీలోనూ విజన్-2047 లక్ష్యంగా ముందుకెళుతున్నామని తెలిపారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని అన్నారు.

## రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి,:** రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఇందూరులో పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, కానీ ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... పసుపు బోర్డు ఏర్పాటుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనిని రాజకీయ కోణంలోనే ప్రకటన చేశారన్నారు. నిజంగా రైతుల కోసమే ఈ నిర్ణయమైతే పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారన్నారు. పసుపు బోర్డు కోసం బీఆర్ఎస్ పార్టీయే పోరాటం చేసిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే పసుపు బోర్డు కోసం కృషి చేశానన్నారు. నిజామాబాద్‌కు విమానాశ్రయం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీ అర్వింద్‌పై ఉందన్నారు.

## ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

మొదటి పేజీ తరువాయి

ఎన్డీఆర్ఎఫ్ 18 వేలకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించిందని, మూగ జీవుల ప్రాణాలను కూడా రక్షించిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు.

## గన్నవరం ఎయిర్ పోర్టులో అమిత్ షాకు వీడ్కోలు పలికిన నారా లోకేశ్



మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తో పాటు రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నూతన ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ నూతన ప్రాంగణాన్ని హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులతో కలిసి నారా లోకేశ్ పరిశీలించారు. సంస్థకు సంబంధించిన విషయాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అనంతరం ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణ ప్రారంభోత్సవంలో ఇతర నేతలతో కలిసి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్క నాటారు. విపత్తుల సమయంలో ఎలా ఎదుర్కోవాలో తెలిపే విన్యాసాల రూపంలో ఎన్డీఆర్ఎఫ్ ప్రదర్శనను వీక్షించారు. అనంతరం తిరుపతి రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇతర నేతలతో కలిసి మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు దగ్గరుండి నారా లోకేశ్ వీడ్కోలు పలికారు.

## మోదీ, చంద్రబాబు నాయకత్వంలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తాం



**అమరావతి,:** కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీలో పర్యటిస్తున్నారు. ఆయన కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని అన్నారు. ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల నాయకత్వంలో ఏపీలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తామని భరోసా ఇచ్చారు. గడచిన ఆర్నెల్లలోనే ఏపీకి రూ.3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల ప్యాకేజి ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళతామని చెప్పారు. గత ప్రభుత్వం అమరావతి రాజధానిని బుట్టదాఖలు చేసిందని, తాము అమరావతికి చేయూతనందిస్తామని తెలిపారు. హడ్కో ద్వారా అమరావతి నిర్మాణానికి రూ.27 వేల కోట్ల సాయం అందిస్తున్నామని అమిత్ షా వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని అన్నారు. 2028 లోపు ఏపీ మొత్తం పోలవరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు పారిస్తామని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని స్పష్టం చేశారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వే జోన్ ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా వెల్లడించారు.

## స్టీల్ ప్లాంట్‌ను ఏం చేస్తారో చెప్పండి: బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం:స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం ఇటీవల ఇచ్చిన ప్యాకేజీపై కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం(జనవరి19) బొత్స సత్యనారాయణ విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడారు. 'వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని స్పష్టంగా ఎందుకు చెప్పలేదు. దీపం పథకంలో భాగంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసి ఉండాల్సిందని కేంద్ర మంత్రి కుమార్ స్వామి చెప్పారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అప్పట్లో ఆపడం వల్లే ప్రైవేటీకరణ జరగలేదని ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి చెప్పారు. ప్రధాని,అమిత్‌షా, సీఎం చంద్రబాబు ప్రయివేటీకరణ జరగదని ఎందుకు చెప్పలేదు. ప్రైవేటీకరణలో భాగంగానే ప్యాకేజీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్‌పై ముసుగులో గుద్దులాట వద్దు.మీ వైఖరి స్పష్టంగా చెప్పాలి. ఇచ్చే 11 వేల కోట్లకు ఎన్నో షరతులు పెట్టారు. ప్యాకేజీ వెనుక ఏదో మతలబు ఉంది. కోట్లాది మంది వచ్చిన కుంభమేళాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. ప్రభుత్వానికి ప్రచార ఆర్భాటం తప్ప ఇంకేమీ కనిపించలేదు. తిరుపతి సంఘటనపై కోర్టులు సుమోటోగా కేసు నమోదు చేయాలి. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చెయ్యాలి. సొంతగా గనులు కేటాయించాలి. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఇచ్చిన మాటను కూటమి నేతలు నిలబెట్టుకోవాలి. లేదంటే కార్మికులతో కలిసి ఉద్యమం చేస్తాం.మొదటి నుంచి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైఎస్సార్‌సీపీ వ్యతిరేకం. కేంద్రహోం మంత్రి వస్తే రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడడం మానేసి జగన్ ఏమి చేస్తున్నాడు అని మట్లాడుకుంటున్నారా. రుషి కొండ భవనాల కోసం డిన్నర్ మీటింగ్ పెట్టరా. వైఎస్ జగన్‌కు ఎన్ని బెడ్ రూములు, ఎన్ని బాత్ రూములు ఉన్నాయన్న దాని మీద చర్చిస్తారా. రాష్ట్రానికి ఇదేం ఖర్మ. చంద్రబాబు ప్రచారం కోసం దుబారా ఖర్చులు చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. ప్రభుత్వంలో ఎవరికి ఎన్ని ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చుకుంటారో వారి ఇష్టం'అని బొత్స అన్నారు.

# ఉరి వేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండలంలో చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు..పొడ్చన్ పల్లి గ్రామానికి చెందిన అరిగే కృష్ణ కూతురు సింధూజ(19)మెదక్ పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ రెండో




సంవత్సరం చదువుతుంది.గత నెల రోజులుగా కాలేజీకి వెళ్లకుండా ఇంట్లో దిగులుగా ఉంటుంది.కుటుంబీకులు కళాశాలకు ఖచ్చితంగా వెళ్ళమని చెప్పడంతో ఆవేశానికి గురైంది.సింధూజ శనివారం మధ్యాహ్నం ఇంట్లో కుటుంబీకులు ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుంది.వెంటనే కుటుంబీకులు గమనించి స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందింది.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## తాటి చెట్టుపై నుండి జారిపడి గీత కార్మికునికి గాయాలు




వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో కల్లుగీత కార్మికుడు గ్రామ సొసైటీ అధ్యక్షుడు అయినా మద్దెల మారయ్య తండ్రి సత్తయ్య వయసు 58 సంవత్సరాలు ఉదయం వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారి కింద పడడంతో అతని కాలు విరిగినది, అతనిని భువనగిరి ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని సుప్రజ హాస్పిటల్ తీసుకెళ్లారు,అతనికి ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య గాజుల ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని అన్నారు, పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అదేవిధంగా రేపు జరగబోయే కలెక్టర్ ఆఫీస్ నందు కల్లుగీత కార్మికుల ధర్నాను విజయవంతం చేయవలసిందిగా కల్లుగీత కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు పలుసం స్వామి తోలుపునూరి శంకరయ్య కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభకు బయలుదేరిన ఉద్యమ నాయకులు



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, కళాకారులు మానుకోటలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభకు బయలుదేరారు. ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మానుకోటలో ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడానికి ఉద్యమకారులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని,ఈ ఆత్మగౌరవ సభకు తెలంగాణలో ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ జోగు అంజన్న ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. సభకు బయలుదేరిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గందమల్ల బాలయ్య, రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్, మహిళా విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, , జిల్లా సాంస్కృతిక కన్వీనర్ మల్లం వెంకటేశం, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, ఎదురుగట్ల చిన్న యాదగిరి, పెద్ద యాదగిరి ఎదురుగట్ల సందయ్య, ఎదురుగట్ల లక్ష్మయ్య తదితర నాయకులు బయలుదేరి వెళ్లారు.

## నిస్వార్థ కార్మిక సేవకుడు.. సానికొమ్ము..



భద్రాద్రి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ - కొమ్ము శ్రీనివాసరావు, (శుభోదయం న్యూస్) జనవరి.19 : సొంత పని కొంత మానుకొని పొరుగు వానికి సహాయపడవోయ్ అన్న గురజాడ మాటలను ఆదర్శంగా తీసుకొని. నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యక్తి. సాని కొమ్ము శంకర్ రెడ్డి. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న యువ నాయకుడు. సానికొమ్ము శంకర్ రెడ్డి. గత మూడు సంవత్సరాల క్రితం స్థానిక.( ఐ.టి.సి) (పి ఎస్ పి డి) కర్మాగారంలో జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో(బి ఆర్ టి యు) తరపున పోటీ చేసి మిగతా సంఘాలకుగట్టి పోటీనే ఇచ్చారు. నాటినుండి నేటి వరకు కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ కార్మికుల పక్షపాతిగా మిగిలిపోయారు. ఈ నేపథ్యంలో ఈనెల 30వ తారీఖున జరగనున్న కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలకు ఆయన సిద్ధమయ్యారు. ఆసియాలోని అతిపెద్ద కర్మాగారంగా పేరుగాంచిన.. ఐ టి సి (పి ఎస్ పి డి) కర్మాగారంలో స్థానిక కార్మికులతో పాటు బదిలీలతో కలుపుకొని 1235 ఓట్లు ఉన్నాయి. గత 13వ వేతన ఒప్పందంలో కార్మికులకు పెద్దగా ఒరిగింది ఏమీ లేదని సానికొమ్ము.శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. (ఎ ఐ టి యు సి) (ఐ ఈ యు) సంఘాలు బలపరుస్తున్న (. బి ఆర్ టి యు) అభ్యర్థిగా సాని కొమ్ము శంకర్ రెడ్డి. పోటీ చేస్తున్నారు. జరగబోయే 14వ వేతన ఒప్పందంలో అన్ని వర్గాల కార్మికులకు సంపూర్ణ న్యాయం జరగాలంటే (బి ఆర్ టి యు) కే సాధ్యమని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గుర్తింపు సంఘాల కార్మికుల ఎన్నికల్లో. గెలిచిన సంఘాల. నాయకుల. పనితీరు చూశామని ఆ సంఘాల పట్ల గాని ఆ నాయకుల పట్ల గాని. కార్మికులకు సరైనన్యాయం జరగలేదని. ప్రతి కార్మికునికి సంపూర్ణన్యాయం జరగాలంటే. (బి ఆర్ టి యు) కార్మిక సంఘం వల్లనే అది సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. మంచితనానికి మారుపేరుగా కార్మికుల మనసుల్లో నిలిచిపోయిన.( బి ఆర్ టి యు) గుర్తింపు కార్మిక సంఘం యువ నాయకుడైన. సాని కొమ్ము శంకర్ రెడ్డి ని కార్మిక నాయకుడిగా గెలిపించుకోవాలని అన్ని వర్గాల కార్మికులు ఎదురు చూస్తున్నారని. (బి ఆర్ టి యు) మిత్రపక్షాల కార్మిక నాయకులు తెలియజేశారు. బూర్గంపాడు మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో జన్మించిన సాని కొమ్ము శంకర్ రెడ్డి. ఈ ప్రాంతంలోని ప్రజా సమస్యల పట్ల కార్మికుల సమస్యల పట్ల. మంచి అవగాహన కలిగిన వ్యక్తిగా నిరంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ. ప్రతి కార్మికుడికి నేను ఉన్నానంటూ భరోసా కల్పిస్తూ. మంచితనానికి మారుపేరుగా పిలవబడే. నిస్వార్థ ప్రజా సేవకుడు. అన్ని వర్గాల ప్రజలతో పాటు కార్మికులకు. అందుబాటులో ఉండే మానవత్వంతో కూడిన బలమైన కార్మిక యువనాయకుడిని. రాజకీయాలకు. కులాలకు. మతాలకు అతీతంగా కార్మికుల సేవే. పరమావధిగా భావించే.( బి ఆర్ టి యు) గుర్తింపు సంఘంయువ నాయకుడు. మిత్రపక్షాలు బలపరిచిన. సాని కొమ్ము. శంకర్ రెడ్డి ని గెలిపించుకోవాలని కార్మిక లోకం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. కార్మిక సేవలో అలుపెరగని.యువకి శోరంగా పేరు గాంచిన. సానికొమ్ము శంకర్ రెడ్డి ని గెలిపించుకోవాలని కార్మిక లోకం ఎదురుచూస్తుందనీ. కర్మాగారములో పనిచేస్తున్న కొందరుకార్మికులు స్పష్టం చేశారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం

### మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్




టేక్మాల్, మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో మెదక్ జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ యూసుఫ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి దూసుకెళ్తుంది అని ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొంతమంది బీ ఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఆందోల్ నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి అందోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని ధీమ వ్యక్తం చేశారు. టేక్మాల్ మండలంలోనీ ఆయా గ్రామాలలో బీటీ రోడ్లు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. ఆందోల్ నియోజకవర్గం లోని ఆందోల్ మండలంలో కళాశాలలు, సంగుపేట్ హైవే రోడ్ నుండి అన్న సాగర్ వరకు హైవే పెద్ద రోడు అవుతుందని తెలిపారు. అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన ధీమ వ్యక్తం చేశారు. గ్రామసభల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు, ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 200 యూనిట్ల కరెంటు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఆందోల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ప్రతి ఒక్కరికి మంత్రి దామోదర్ రాజనర్సింహ అండగా ఉంటారని ఆయన అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి మంత్రి దామోదర రాజ నరసింహ ఆధ్వర్యంలోనే అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త పాతని తేడా లేకుండా పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కృషి చేస్తున్నామని అన్నారు. త్వరలో టేక్మాల్ మండలంలో మరికొన్ని గ్రామాలలో బీటీ రోడ్లు మరియూ కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభిస్తామని అన్నారు. అభివృద్ధికి మారుపేరు మంత్రి దామోదర రాజనర్సింహ అని ఆయన అన్నారు. ఏదేమైనప్పటికీ కూడా దామోదర్ రాజనర్సింహ హయంలోనే అభివృద్ధి చెందుతుందని మెదక్ జడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ యూసుఫ్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై కానీ మంత్రి దామోదర్ రాజనర్సింహ పై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తే తస్మాత్ జాగ్రత్త ఖబర్దార్... ఎందుకంటే అందోల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అంటే కారణం మంత్రి దామోదర్ రాజనర్సింహ అని ఒక ప్రకటనలో తెలిపారు. బోరంచ మరియు బొగులంపల్లి ఎత్తిపోతల పథకం తెచ్చిన ఘనత దామోదర్ రాజనర్సింహదే జెఎన్టియు కళాశాలకు మరో ఐదు కోట్ల నిధులు కేటాయించిన ఘనత మంత్రి దామోదర్ రాజనర్సింహదే అని అన్నారు.

## చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



(శుభోదయం న్యూస్) : ఈరోజు 125 - గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజక్కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలన్నార అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , సిద్దనోల సంజీవరెడ్డి ,పాలకృష్ణ ,రాజేందర్ రెడ్డి ,బల్ రెడ్డి అవిజె హన్మంతు ,శ్రీధర్ వర్మ , శ్రీకాంత్,వేణు గౌడ్ నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## సింగపూర్‌లో ముఖ్యమంత్రి పర్యటన...

### తెలంగాణ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



వరంగల్ జిల్లా ప్రతినిధి అల్లేపు శ్యామ్ (శుభోదయం న్యూస్):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.హైదరాబాద్‌లో రూ.450కోట్ల పెట్టుబడులతో అత్యాధునిక ఐటీ పార్క్ నిర్మాణానికి ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ సంస్థ క్యాపిటల్యాండ్ ముందుకొచ్చింది.సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రపంచస్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటైన క్యాపిటల్యాండ్ హైదరాబాద్ నగరంలో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది.ముఖ్యమంత్రి గారితో పాటు ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నతాధికారుల బృందం క్యాపిటల్యాండ్ ప్రతినిధులతో జరిపిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది.ఈ చర్చల్లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి,సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి,క్యాపిటల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం,సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు.క్యాపిటల్యాండ్ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.క్యాపిటల్యాండ్ గ్రూపు చేపట్టే ఈ కొత్త ఐటీ పార్క్ హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు.బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు,గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను క్యాపిటల్యాండ్ నిర్మించే ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని,తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని క్యాపిటల్యాండ్ సీఈఓ గౌరీ శంకర్ నాగభూషణం అభిప్రాయపడ్డారు.క్యాపిటల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో ఇంటర్నేషనల్ టెక్ పార్క్ అవాన్స్ హైదరాబాద్,సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది.గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది.ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

# కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కొరకు వార్డు సభలు రామగుండం నగరపాలక సంస్థ (ఎఫ్ ఎ సి) కమిషనర్ జె.అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కొరకు ఈ నెల 21,22,23 తేదీలలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ), జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీ ఉదయం 1,2,11,12,21,22,31,32,41,42 మధ్యాహ్నం3,4,13,14,23,24,33,34,43,44 డివిజన్ లలో 22 వ తేదీ ఉదయం 5,6,15,16,25,26,35,36,45,46 మధ్యాహ్నం 7,8,17,18, 27,28 37,38,47,48 డివిజన్ లలో, 23 వ తేదీ ఉదయం 9,19,29,39,49, మధ్యాహ్నం 10,20,30,40,50 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్త రేషన్ కార్డులకు ఈ వార్డు సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. తమపేరు, కుటుంబసభ్యుల పేర్లు, ఆధార్ నెంబర్, చిరునామా, మొబైల్ నెంబర్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా రామగుండం నియోజకవర్గం 8.ఇంక్లైన్ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం,



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) తేదీ:-19-01-2025 ఆదివారం ఉదయం 11:00 గంటలకి నాయకులు అంబెడ్కర్ వాది బొచ్చు శంకర్ గారి అధ్యక్షతన 8.ఇంక్లైన్ కాలనీ పట్టణంలోని ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్ కూడలి ఉన్నా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమం



నిర్వహించారు,ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ రామగుండం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మారపెల్లి రవికుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గప్రసాద్ విచ్చేసినారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రమాదంలో ఉంది కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ప్రజల అందరిపై ఉన్నది.దళిత బీసీ.ఎస్సీ, ఎస్టి మైనారిటీ ప్రజలందరు ఏకం కావాలి రాజ్యాంగం నీడలోనే అందరికీ రక్షణ జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ భారత రాజ్యాంగ పుస్తక గ్రందం ప్రతి ఒక్కరు చదవాలని మహనీయుల ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి మహనీయను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలనిఅతిదులు బహుజన్ సమాజ్ పార్టీ రామగుండం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, మారపెల్లి రవికుమార్, మరియు కాగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గప్రసాద్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానమాల రెండో వారం నిర్వహించారు, అనంతరం అతిదులను శాలువాలతో ఘనంగా సన్మానించుకున్నారు,కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అడిషినల్ మేనేజర్ బొంకురి మోహన్, ఐరేణి ఉదయ్ కుమార్, బైరం సదానందం గారు, శ్రీ శంకర్ దయాల్ శర్మ , కల్వల రాజానర్సు, చిలుకల రవి, భత్తుల దేవేందర్ రెడ్డి, యండి బషీర్ గార్లతో పాటు వివిద సంఘలా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జ్ఞానమాన కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది,

## చత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా పూజారి టామ్ కేర్ మారేడుపాక అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ ను ఖండించండి.

### కే రాజన్న. సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి.



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,శుభోదయం న్యూస్)చత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా పూజారి టామ్ కేర్ మారేడు పాక అడవుల్లో బడే దామోదర్ తో పాటు 17మందిమావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్ లో కాల్చి చంపడాన్ని సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ ఖండిస్తుందని పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే రాజన్నఅన్నారు.ఈరోజు గోదావరిఖని ఐ ఎఫ్ టీ యుకార్యాలయంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కే రాజన్నమాట్లాడుతూ ఈ ఎన్కౌంటర్లపై పై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విప్లవ సంస్థలను 2026 నాటికి లేకుండా చేస్తానని మోడీ,



అమిత్ షా ప్రభుత్వం ప్రకటించింది. చతిస్గడ్ లో ఇప్పటికే 265 మందిని బూటకపు కౌంటర్లలో హత్యచేసిందన్నారు.ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం బహుళ జాతి సంస్థల కు ఖనిజ సంపదను అప్ప చెప్పుటకు సంపదను కొల్లగొట్టుటకు ఆ ప్రాంతాల నుండి ఆదివాసి లను ఎల్లగొట్టుటకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, పోలీస్ అధికారుల సమావేశంజరిగింది.ఇందులో సీఎం లు పోలీసుల అధికారులు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో విప్లవ సంస్థలను లేకుండా చేయాలని ప్రణాళికను రూపొందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పాసిస్తూ ప్రభుత్వంతో కలసి ఆపరేషన్ కగా ర్ లో భాగమై తెలంగాణ రాష్ట్రంలో విప్లవ సంస్థలు లేకుండనాయకత్వాన్ని లేకుండా చేయుటకు అంతం చేయుటకు పూనుకుంది. బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూటకపు ఎన్ కౌంటర్ లనుఆపాలి.దేశంలో రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలకు అధికారం శాశ్వతం కాదు. ఈ దేశంలో ఆర్థిక అసమానతలు పోవాలనే లక్ష్యంతో సమ సమాజ స్థాపనకై పోరాడుతున్న విప్లవ సంస్థలను బూటక పెన్ కౌంటర్ల వేరే హత్యలు చేయటం అత్యంత దుర్మార్గం.విప్లవ సంస్థలది మార్క్సిజం లె నినిజం మావో ఆలోచన విధానంతో పనిచేసే సైదాంతిక భావజాలం. వ్యక్తులను సంస్థలను వివిధ పేర్లతో కొంతకాలం హత్యలు చేయవచ్చు. నిషేధాలు ఎన్ ఐ ఐ, ఉప చట్టాల కిందనిర్బంధాన్ని కొనసాగించవచ్చు కానీ ఈ నిర్బంధాలతో, హత్యాకాండతో విప్లవోద్యమాలను ఆపరని స్పష్టం చేస్తున్నాము. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపితో కలిసి విప్లవ సంస్థలపై చేస్తున్న నరమేధాన్ని ఆపాలి లేకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కాంగ్రెస్ తప్పదనిహెచ్చరించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారాన్ని చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూడా తుంగలో తొక్కి ఈనాటికి ఆరు గ్యారెంటీ ల లో ఏఒక్కటికూడా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో 2025.ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమంనిర్వహిస్తుందన్నారు.ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, నాయకులు ఈ నరేష్, ఈదునూరీ రామకృష్ణ , ఎం దుర్గయ్య,ఐ రాజేశం, గుండేటి మల్లేశం, ఎడ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

### రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి(శుభోదయం న్యూస్) జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి హమాలీ కార్మిక సంఘం భవనం, రైల్వే స్టేషన్ ఆవరణ లో ట్రాఫిక్ రూల్స్, రాష్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్, వాహన ధ్రువీకరణ పత్రాల ఉపయోగం పై అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అదేవిధంగా తమ వెహికల్ కి ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలి. మద్యం సేవించి వాహనాలునడపరాదు మరియు అతివేగంగాఅజాగ్రత్తగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు. వాహనాలు నడిపినప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలి. ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండి డ్రైవింగ్ చేయాలి తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలి. అలాగే ఎవరైనా రోడ్డు ప్రమాదాల బారిన పడితే వారి సమాచారం పోలీసు వారికి మరియు108 కి అందించి,ఇంకా వారిని దగ్గరలోని ఆసుపత్రికితరలించడంలోసహాయపడాలి.మన నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కొన్నికుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సంఘ కార్యదర్శి, సంపత్,ఆర్ఎస్ఐ. రవికాంత్ పాల్గొన్నారు.

## హైదరాబాదులో కెసిఆర్, కేటీఆర్ గారిని కలిసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) హైదరాబాదులో ఆదివారం రోజున ఉదయం కేటీఆర్ గారిని సాయంత్రం కెసిఆర్ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్.

## ఇ-సమ్మిట్ హైదరాబాద్




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : హైదరాబాద్‌లోని చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ , ఐ ఐ టి ఢిల్లీ, ఈడిసి- సిబిఐటి, ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మరియు ఎఐసిటిఈ ఐడియా ల్యాబ్ , సిబిఐటి సహకారంతో బీఇ -కాన్ 2025లో భాగంగా " ఈ -సమ్మిట్ హైదరాబాద్ రీజనల్స్"ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 250 విద్యార్థులు , 50ం స్టార్టప్‌లు, 25ం న్యాయమూర్తులు మరియు మార్గదర్శకులు మరియు 5 మంది పెట్టుబడిదారుల హాజరైరు. స్టార్టప్ క్లినిక్ (నెట్‌వర్కింగ్ అరేనా), బ్లూప్రింట్ (బిజినెస్ ప్లాన్ కాంపిటీషన్) మరియు మూన్‌షాట్ (నిధుల కోసం పిచింగ్ ట్యాంక్) వంటి ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబిఐటి - ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సలహాదారులు ప్రొఫెసర్ ఉమాకాంత చౌదరి ప్రసంగిస్తూ ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులు మరియు నిపుణుల మధ్య వ్యవస్థాపకత సంస్కృతిని ప్రోత్సహిస్తుంది. వ్యాపారంలో వాస్తవ ప్రపంచ సవాళ్లు మరియు పరిష్కారాల గురుంచి తెలుసుకోవచ్చు. సంభావ్య పెట్టుబడిదారులు లేదా సహకారులను కనుగొనడంలో స్టార్టప్‌లకు సహాయపడుతుంది. అనుభవజ్ఞులైన వ్యాపారవేత్తల అనుభవాల నుండి తెలుసుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి వి. సంధ్య, శ్రీ పి సురేందర్ రెడ్డి మరియు రెండు సంస్థల నుండి విద్యార్థి సమన్వయకర్తలు గా వ్యవహించారు .

## శంకర్‌పల్లి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ





శంకర్‌పల్లి: జనవరి 19: (శుభోదయం):శంకర్‌పల్లి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల సంఘం గౌరవ అధ్యక్షులు కిచ్చన్నపల్లి నారాయణ ముదిరాజ్, మండల అధ్యక్షులు తలారి మైసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు మన్నే వెంకటేష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు రాములు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, తిరుపతి ముదిరాజ్, వెంకట్రామ్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సుధీర్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, తలారి యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన రెంటచింతల రైల్వే స్టేషన్లో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మండల పరిధిలోని పాల్వాయి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు(49) సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన తన ఇద్దరు పిల్లలతో ఉల్లాసంగా గడిపాడు. పిల్లల సెలవులు ముగియనున్న క్రమంలో కూతురితో గుంటూరు వేళ్ళేందుకు ఆదివారం పాల్వాయి నుంచి ఆటోలో రెంటచింతల రైల్వే స్టేషన్ చేరుకున్నారు. గుంటూరు వైపు బయలుదేరే రైలు స్టేషన్ చేరుకోగానే కిక్కిరిసిన బోగిలోకి వారు ఎక్కగా, జారిన పాదరక్ష తీసుకునే క్రమంలో ఏడుకొండలు ప్రమాదవశాత్తు కదులుతున్న రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. మృతుడు గ్రామంలో ముఠా మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య పద్మ, బీటెక్ చదువుతున్న కుమారుడు శ్యామ్,ఇంటర్ చదువుతున్న కూతురు స్రవంతి ఉన్నారు. పండుగను పురస్కరించుకుని భార్య బిడ్డలతో ఇంట సంక్రాంతి సందడి చేసిన కుటుంబంలో ఇంటి దిక్కు ఏడుకొండలు దుర్మరణంతో విషాదం చోటు చేసుకుంది. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ ఐ వెంకట్రామయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నలగుండ్ల గ్రామ ముఖ ద్వారం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని నల్లగుండ్ల గ్రామం లో రూ 8 లక్షల తో నూతనంగా నిర్మించిన గ్రామ ముఖద్వారం ను ఆదివారము ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు కూసినేని రవి, కూసినేని శేఖర్ లు డ్రమ్స్ వాయిద్యాలు మధ్య బాణా సంచులు పేల్చుతూ ఘన స్వాగతం పలికి, శాలువా పూలమానాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ నల్ల గుండ్ల గ్రామానికి చెందిన కూసినేని శేఖర్ సాఫ్ట్వేర్ గా ప్రవేట్ ఉద్యోగం చేస్తూ రూ 8 లక్షలతో గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ముఖద్వారం నిర్మించడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కోసం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి ,నీటి సంఘం అధ్యక్షులు నునసారాళ్ళ రామాంజనేయులు ,టిడిపి నాయకులు దేవదాస్ గౌడు, మహేష్ గౌడు, మునీశ్వర్ గౌడు, కొమ్ము వెంకటేశు, తిరుపాల్ నాయుడు, వెంకట్రామ్ చౌదరి శ్రీనివాసులు గౌడు బర్మా విరేష్ ఈడిగ వెంకట రాముడు బొందిమడుగుల మోహన్ ప్రతాప్ యాదవ్ లింగనేని దొడ్డి రాముడు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి దాడులకు బెదిరేదిలేదు...

### వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి



కావలి: (శుభోదయం న్యూస్) :చంద్రబాబు,లోకేష్ లు వైసిపి నాయకులు, కార్యకర్తలపై విచ్చలవిడిగాదాడులు చేయిస్తున్నారని,వారిదాడులకువెరిసేదిలేదని, నెల్లూరుజిల్లావైసిపి అధ్యక్షుడుకాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కావలిలోఆదివారం ఏర్పాటుచేసినవిలేకరలు సమావేశంలోఆయనమాట్లాడారు. టిడిపిఅధికారంలోకివచ్చినప్పటి నుంచి అభివృద్ధిసంక్షేమాన్ని విస్మరించివైకాపాశ్రేణులపై దాడులుచేయడమే నిత్యకృత్యంగామార్చుకున్నారన్నారు. బాహాటంగానేమాదిరాజకీయ పరిపాలనఅని, రెడ్ బుక్ రాజ్యాంగంఅని, కక్ష్యసాధింపులే మాకుముఖ్యంఅని చెబుతున్నారన్నారు. టిడిపి నాయకులదాడిలోగాయాలపాలైన వైసిపినాయకుడు చికిత్సకోసం కావలిలోనిప్రభుత్వఏరియా ఆస్పత్రికివస్తే, ఇదేఆస్పత్రి ప్రాంగణంలోటిడిపినాయకులు ఆయనపైమళ్లీదాడిచేయడం దారుణమన్నారు. టిడిపి నాయకులు ఏస్థాయిలోవైసిపి నాయకులపైబరితెగించి రెచ్చిపోతున్నారంటే దెబ్బలుతిని ఆస్పత్రికివస్తే మళ్లీఅక్కడికేవచ్చి దాడులు చేస్తున్నారని, అన్యాయంజరిగిందని రక్షణ కల్పించమనిపోలీస్ స్టేషన్ కు వెళ్లితేఅక్కడకుకూడావచ్చి దాడులుచేస్తున్నారనిఇంతటి దారుణం, దౌర్భాగ్యమైన పరిస్థితులుగతంలోఎన్నడూ లేవన్నారు. కావలి నియోజకవర్గంలోనిబోగోలు మండలంఏనుగులుబావి పంచాయతీ కోళ్లదిన్నె గ్రామంలో టిడిపినాయకులుదాడిలో తీవ్రగాయాలై కావలిప్రభుత్వ ఆస్పత్రిలోచికిత్సపొందుతున్న వైసిపినాయకుడుపల్లెబోయిన శ్రీనివాసులురెడ్డిదంపతులు చెబుతున్నవిషయాలువింటుంటే కన్నీళ్లువస్తున్నాయనిఅన్నారు. టిడిపిఅధికారంలోకివచ్చిన,ఏడు నెలలకాలంలోగ్రామంలోఎంతటి దయనీయమైనజీవితాన్ని గడిపారో, కక్ష్యసాధింపుచర్యల్లో భాగంగాగ్రామంలోనిటిడిపి నాయకులుఎన్నిరకాలుగా హింసించారోవర్ణణాతీతం అని పేర్కొన్నారు. కేవలంఏడునెలల కాలంలోకూటమికిఎందుకుఓటు వేశామాఅని ప్రజలుఆవేదన, ఆందోళనచెందేపరిస్థితి వచ్చిందంటే చంద్రబాబుదుర్నీతి పాలనఎలాఉందో అందరూ ఆలోచించాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోనివైసిపి



అధికారంలోకిరావడం ఖాయమన్నారు. టిడిపి నాయకులుదాడులుచేయడం, పోలీసులచేతకొట్టించడం, ఆస్తులు లాక్కోవడం, వ్యాపారాలను దెబ్బకొట్టడం, వృత్తులనుధ్వంసం చేయడం...ఇలాఎన్నిరకాలుగా దమనకాండను కొనసాగించాలో అన్నిరకాలుగాచేస్తూనేఉన్నారని అన్నారు. అధికారంఎవ్వరికీ శాశ్వితంకాదని,పోలీసులు అండదండలులేకుండాటిడిపి నాయకులుధైర్యంగాగ్రామాల్లో స్వేచ్ఛగాతిరగగలరా, మనుగడ సాగించగలరాఅని ఆయనసవాల్ చేశారు. పోలీసులుఅధికారులు టిడిపినాయకులను ప్రసన్నం చేసుకోవడానికిఎగిరెగిరి పడుతున్నారని, వైసిపి అధికారంలోకి రాగానేవారిపరిస్థితి ఎంతదారుణంగాఉంటుందో తలుచుకుంటేనే జాలి వేస్తుందన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులకుచెందిన ఎన్ని కుంటుబాలనుక్షోభకుగురిచేశారో, వారందరిఆత్మభిమానం గర్వపడేలా,దుర్మార్గమైనదుష్ట సాంప్రదాయానికిపాల్పడినటీడీపీ నాయకులను, వారివెనుకఉన్న వ్యక్తులను, వారికిఅండగాఉన్న పోలీసుఅధికారులను వదిలిపెట్టమనిహెచ్చరించారు. తాజాసంఘటనలో దాడిచేసిన వారుఇద్దరు, దాడిచేయించుకొని బాధితులైనవారు8మందిపై కేసులుబనాయించారనిఅన్నారు. దాడిచేసినవారిని రాచ మర్యాదలతోవదిలివేసి, భాధితులనుపోలీస్ స్టేషన్ లోపెట్టి ఇబ్బందికిగురిచేయడమేమిన్యాయమన్నారు. పోలీసులఅండతో, పోలీసులనుఅడ్డుపెట్టుకొని చంద్రబాబుప్రభుత్వంమనుగడ సాగించలమనిభావించడం పొరపాటన్నారు. వైసిపిశ్రేణులను భాధపెట్టినవారు సప్తసముద్రాలు అవతలఉన్నా, వారినిలాక్కొనివచ్చి వంటిపైఉన్న బట్టలుఊడదీయడంఖాయమని హెచ్చరించారు. టీడీపీనాయకుల మెప్పుకోసంపోలీసులుచేస్తున్న పాపాలుభవిష్యత్ లో వారికి శాపాలుగామారుతాయని అన్నారు.ఆరోజుఇప్పుడున్న ఏమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి ఎవ్వరూ మీ దగ్గరకురారని,కనీసంకాపాడే ప్రయత్నంకూడాచేయరనే విషయాన్నిపోలీసులు గుర్తించుకోవాలన్నారు. ఉద్యోగాలు కోల్పోయివీధినపడితేఅప్పుడు మీకు, మీకుటుంబాలకుఆబాధ తెలుస్తోందని, ఇప్పుడువైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులుపడుతున్న బాధకు పదిరెట్లుబాధపడే పరిస్థితులుఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. భాధితుల ఫిర్యాదుపైపోలీసులుచట్టప్రకారం కఠినచర్యలుతీసుకోవాలని, లేకపోతేపోలీసులపైప్రైవేటు కేసులునమోదుచేయిస్తామని హెచ్చరించారు. అధికారంలేకపోయినాఎన్ని దెబ్బలయినాతింటామేకానీ,పార్టీ నాయకులు, కార్యకర్తలనుగాలికి వదిలేసిసేప్రసక్తే లేదన్నారు. పై విలేకరులసమావేశంలో కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్, మాజీఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి,వివిధమండలాలనుండివచ్చిననాయకులు,కార్యకర్తల ంతదితరులుపాల్గొన్నారు.

## నల్ల గుండ్లలో ఘనంగా జరిగిన హాజరత్ సయ్యద్ మునీర్ భాష ఉరుసు....

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని నల్ల గుండ్ల గ్రామంలో ఆదివారము హాజరత్ సయ్యద్ మునీర్ భాష (ముని స్వామి) ఉరుసు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ , సర్పంచ్ గౌరవ సలహాదారుడు నునసారాళ్ళ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు నునసారాళ్ళ రామాంజనేయులు, స్థానిక తెలుగుదేశం నాయకులు



దేవదాసు గౌడు, మహేష్ గౌడు, మునీశ్వర్ గౌడు, తదితరులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు కూసినేని రవి, కుషినేని శేఖర్ లు వారికి స్వాగతం పలికారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు దర్గాను దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొమ్ము వెంకటేష్, తిరుపాల్ నాయుడు, వెంకట్రామ చౌదరి, బర్మా వీరేష్, ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడు, మారెళ్ళ ఈడిగ వెంకట రాముడు, రాంపల్లి శ్రీనివాసులు, గిరిగేట్ల సత్య ప్రకాష్, బొందిమడుగుల మోహన్, ప్రతాప్ యాదవ్, లింగనేని దొడ్డి రాముడు, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన కావేరి రసూల్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి



పలువురు యువకులకు ఆదర్శంగా నిలిచిన టీడీపీ యువ నాయకులు కావేరి రసూల్. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, డివి మనోహర్, యారవ ప్రసాద్ రెడ్డి, దేవరపు మాల్యాద్రి, ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు, బండ్ల నారాయణ, ఆర్ ఆర్ రఫీ, పిడుగు శ్రీనివాసులు వాయినేని రాఘవ, అంచూరి వెంకటరెడ్డి, శేషం మోషే, షేక్ కాజా రహమతుల్లా, వార్డు మెంబర్ సుభాని, అస్లీమ్, మెడ బలిమి వెంకటరావు కావేరి రసూల్ ను అభినందించారు.

## రైతులకు పిడుగు లాంటి వార్త చెప్పిన బ్యాంకులు

## గోల్డ్ లోన్ లకు పూర్తిగా పైకం చెల్లించాలని హుకుం జారీ

# లబోబోమంటున్న రైతులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది రైతుల పరిస్థితి. పంటలు లేక ఒక సమస్య, సరిగా దిగుబడి రాక మరొక సమస్య, నీట మునిగి ఇంకొక సమస్య , వచ్చిన పంటకు సరైన ధర లేక ఊహించని సమస్య లతో సతమతమవుతున్న రైతాంగానికి బ్యాంకు అధికారులు తెలిపిన ఒక పిడుగు లాంటి వార్త తో రైతాంగం విలవిలలాడుతుంది. వివరాల్లోకెళితే గతంలో బ్యాంకులు రైతాంగానికి వ్యవసాయ పనులకు లోన్లు లు( క్రాప్ లోన్లు) ఇవ్వడం జరుగుతుంది. బ్యాంకులిచ్చే క్రాఫ్ లోన్లు తక్కువ అమౌంట్లు వస్తున్నందున రైతులు బ్యాంకుల్లో బంగారం తనకా పెట్టి లోన్లు తీసుకోవడం పరిపాటి. ఇంతవరకు బాగానే ఉన్నా గతంలో బ్యాంకులు బంగారు నగలపై ఇచ్చిన లోన్లకు ఒక సంవత్సరకాలం పూర్తి అయ్యే ముందు వడ్డీ కట్టించుకుని తిరిగి లోను రెన్యువల్ చేయడం జరుగుతున్నది. కానీ ప్రస్తుత ఆర్.బి.ఐ విధానాలతో అలా బంగారు నగల లోన్లు వడ్డీ కట్టించుకొని రెన్యువల్ చేయడానికి వీలులేదని పూర్తిగా పైకం చెల్లించి లోను రద్దు చేసుకోవాలని, తిరిగి కొత్త లోన్ చేయమని బ్యాంకులకు



ఆర్బీఐ నిబంధనలను ప్రకటించింది. బ్యాంకు అధికారుల ఆదేశాలు విన్న రైతులు బంగారు నగలపై తీసుకున్న అప్పుకు వడ్డీ చెల్లించిడమే కష్టం గా ఉన్న ఈ సమయంలో బ్యాంకులు ఈ విధంగా నిబంధనలను పెట్టడం సరికాదని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

### ఆర్.బి.ఐ నిబంధనలతో రైతులకు గడ్డుకాలం

ఆర్.బి.ఐ విధానాలను రైతులకు తెలిపిన బ్యాంకు అధికారులకు రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. రైతులకు ప్రోత్సాహాలిచ్చి రైతును కాపాడాల్సిన పరిస్థితిలో పిడుగు లాంటి వార్త చెప్పి మొదలే అంతంతమాత్రంగా ఉన్న రైతుల పరిస్థితిని ఇంకా దిగజార్చడం శోచనీయమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల కొత్త నిబంధనలతో చిన్న సన్నకారు రైతులు, చిరు వ్యాపారులు గడ్డు పరిస్థితిని ఎదుర్కోబోతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన సోమిశెట్టి శ్రీనివాసులు

## శ్రీను ను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, పువ్వాడి, యారవ, బొల్లా




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ



సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి పలువురు యువకులకు ఆదర్శంగా నిలిచిన టీడీపీ యువ నాయకులు సోమిశెట్టి శ్రీనివాసులు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, డివి మనోహర్, పందిటి హరీష్, యారవ ప్రసాద్ రెడ్డి, దేవరపు మాల్యాద్రి, ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు, బండ్ల నారాయణ, ఆర్ ఆర్ రఫీ, పిడుగు శ్రీనివాసులు వాయినేని రాఘవ, అంచూరి వెంకటరెడ్డి, దర్శి ఏడుకొండలు, యలమందల రహీముల్లా, శేషం మోషే, షేక్ కాజా రహమతుల్లా, వార్డు మెంబర్ సుభాని, అస్లీమ్, మెడ బలిమి వెంకటరావు కావేరి రసూల్ ను అభినందించారు.

## పదవ తరగతి మార్కుల లిస్టు (ఒరిజినల్) కనిపించటలేదు



Board of Secondary Education
ANDHRA PRADESH, INDIA
TU 310424
SECONDARY SCHOOL CERTIFICATE
REGULAR PC/16/15155/0310424/K5

CERTIFIED THAT KETHU VAMSI KUMAR REDDY
FATHER NAME : KETHU THIRUPALA REDDY
MOTHER NAME : KETHU SUJATHA
bearing ROLL NO. : 2016133785
belonging to GOVT HIGH SCHOOL, PAMURU, PRAKASAM DISTRICT
has Registered and PASSED SSC Examination held in MARCH 2020 in FIRST Division with TELUGU as medium of instruction.

| DATE OF BIRTH | 20/06/2005 | DAY | MONTH | YEAR |
| --- | --- | --- | --- | --- |
| | | TWO ZERO | JUNE | TWO ZERO ZERO FIVE |

THE CANDIDATE SECURED THE FOLLOWING PERCENTAGE OF MARKS


| SUBJECTS | | Marks Secured (In figures) | Marks Secured (In words) |
| --- | --- | --- | --- |
| FIRST LANGUAGE | TELUGU | 70 | SEVEN ZERO |
| SECOND LANGUAGE | HINDI | 62 | SIX TWO |
| THIRD LANGUAGE | ENGLISH | 70 | SEVEN ZERO |
| MATHEMATICS | | 72 | SEVEN TWO |
| GENERAL SCIENCE | | 68 | SIX EIGHT |
| SOCIAL STUDIES | | 66 | SIX SIX |
| GRAND TOTAL | 408 | 408 | FOUR ZERO EIGHT |

Life Skills Education : GRADE SECURED :
Marks of Identification : 1) A MOLE ON THE NECK 2) A MOLE ON THE RIGHT SIDE OF THE CHEST

Head of Institution with School Stamp
HEAD MASTER
GOVT.HIGHSCHOOL
PAMUR,PRAKASAM Dt.
PIN:523108
Date of Issue : 06.08.2024

SECRETARY
BOARD OF SECONDARY EDUCATION
ANDHRA PRADESH, AMARAVATI

ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన కేతు వంశీ కుమార్ రెడ్డి తన పదవ తరగతి మార్కుల లిస్టు ను జిరాక్స్ తీపించుటకు పామూరు పట్టణంలోని మమ్మీ డాడీ సెంటర్ వచ్చి జిరాక్స్ షాపుకు ఇచ్చే క్రమంలో ఎక్కడో జారి పడిపోవడం జరిగింది. చుట్టుపక్కల అన్ని షాపుల వద్ద ఎంత వెతికినా కనిపించలేదని కేతు అన్నాడు.



ఎవరికైనా మార్కుల లిస్టు దొరికితే దయవుంచి తనకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రింది ఫోన్ నెంబర్ కు 8639193171 సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప్పలపాటికి స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఉగ్ర

## పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలకు ఆర్థిక సహాయం అందించిన ఉప్పలపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ సీనియర్ టిడిపి నాయకులు, మాజీ ఎంపీటీసీ, తెలుగు యువత మండల అధ్యక్షులు, పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉప్పలపాటి హరిబాబు పుట్టినరోజు సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఉప్పలపాటి కి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగినది.

### ప్రభుత్వ వైద్యశాలకు 25000 విరాళం



### అందించిన ఉప్పలపాటి

తన పుట్టినరోజు సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు 25000 అన్న చేసినట్లు ఉప్పలపాటి హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు వృధా ఖర్చు చేయకుండా ప్రభుత్వ వైద్యశాలకు ఆర్థిక సహాయం చేయడం మంచి ఆలోచన అని మంచి ఆలోచన చేసిన ఉప్పలపాటిని అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

# టంగుటూరు గ్రంథాలయంలో "చదవడం నాకిష్టం" కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'చదవడం నాకిష్టం' కార్యక్రమం స్థానిక గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు పర్యవేక్షణలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు పరిసర ప్రాంతాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ గంగాభవాని తల్లికి పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్న మోరబోయిన బ్రదర్స్







ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లోని మోపాడు రిజర్వాయర్ వద్ద వెలసివున్న శ్రీశ్రీశ్రీ గంగాభవాని తల్లికి పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్న మోరబోయిన కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాభవాని తల్లి ఆశీర్వాదంతో కనిగిరి నుంచి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయం సాధించడంతోపాటు మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ గా చుంచు కొండయ్య, సూపర్ వైస్ చైర్మన్ గా మోరబోయిన నరసింహారావు లకు పదవులు రావడంతో అమ్మవారికి పొంగళ్ళు పెట్టుకుని మొక్కులు తీర్చుకున్నామని, తీర్థ ప్రసాదాలు స్వీకరించామని మోరబోయిన కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, సూపర్ వైస్ చైర్మన్ మోర బోయిన నరసింహారావు, మోపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మోరబోయిన గిద్దయ్య యాదవ్, మట్లే రాహుల్ యాదవ్, మోరబోయిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుమ్మలబైలు, మర్రిపాలెం చెంచుగూడాలను సందర్శించిన ఏపీ ట్రైకర్ చైర్మన్ బి శ్రీనివాసులు



దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): దోర్నాల మండలంలోని తుమ్మలబైలు మరియు మర్రిపాలెం చెంచుగూడాలను సందర్శించిన ఏపీ ట్రైకర్ చైర్మన్ బి శ్రీనివాసులు ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, తుమ్మల బైలు, మర్రిపాలెం, గిరిజనుల గూడెంలలో, వారి సమస్యలను, వారికి కావలసిన అవసరతలను, అడిగి తెలుసుకున్నారు. తుమ్మల బైలులో గిరిజనులు చేస్తున్నటువంటి" అడ్డ లీఫ్ మేకింగ్ ప్లేట్లను"పరిశీలించారు. వారు ఏ విధంగా తయారు చేస్తున్నది. ఏ విధంగా మార్కెట్ చేస్తున్నది. తెలుసుకున్నారు. దానికి కావలసిన అవసరతలను అడిగి తెలుసుకున్నారు. వారు వీటిని మార్కెట్ చేయుటకు చాలా ఇబ్బంది ఉంది. మాకు సహాయం చేయండి అని అన్నారు. అదేవిధంగా వీటిని తయారు చేయుటకు కొంచెం ఎక్కువ స్థలం కావాలని కోరారు. వాటికి చైర్మన్ గారు శ్రీశైలం దేవస్థానంలో పండుగల సమయంలో వీటిని తీసుకెళ్లే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ఈ గూడెంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తదనంతరం మర్రిపాలెం గూడెం సందర్శించారు. అక్కడ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి గిరిజనుల ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. అక్కడ వారు చేస్తున్నటువంటి వ్యవసాయ పనులకు ఏమేమి అవసరతలు అడిగి తెలుసుకున్నారు. వారు మాకు త్రి ఫేస్ కరెంటు ఇప్పిస్తే పంటలు బాగా పండించుకుంటామని చెప్పారు. తరువాత గూడెం దగ్గరలో హనుమయ్య పొలమును చూశారు. బాగా పండించారు. ఇంకా బాగా పండించి మీరందరూ అభివృద్ధి చెందాలని కోరారు. త్రీఫేస్ కరెంట్ లేకపోయినా, కనీసం వ్యవసాయ కార్యక్రమాలకు అర్హులైన వారికి సోలార్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, ఏపీ ట్రైకర్ చైర్మన్, బి శ్రీనివాసులు, డైరెక్టర్స్ పి లావణ్య, పి అనురాధ, అలాగే పిఓ సార్ శ్రీ కె.వి శివప్రసాద్, ఏపీవో సురేష్ కుమార్, పి హెచ్ ఓ బిసి ధనుంజయ, మరియు ఆర్డిటి డైరెక్టర్, నాగరాజు గారు, మరియు మర్రిపాలెం ఆశ్రమం స్కూల్ హెడ్మాస్టర్, హెచ్ ఏ కనకయ్య సార్,





శుభోదయం

సంపాదకీయం

# కుంభమేళాకు మూలాలు ఎక్కడ?

## (విశ్లేషణ)

ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి మన భారత దేశంలో కుంభమేళా జరుగుతుంది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో గంగా మధ్యప్రదేశ్ ఉజ్జయినీలో సిప్రా మహారాష్ట్ర నాసిక్‌లో గోదావరి ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునల సంగమంలో కుంభమేళా జరుగుతుంది. ఈ నాలుగు ప్రదేశాల్లో లక్షల జనం అక్కడి నదుల్లో స్నానాలు చేస్తుంటారు. తమ పాపాలు కడిగివేయబడతాయనీ, తమకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, భవిష్యత్తులో తమకు, తమ కుటుంబానికీ అంతా మంచే జరుగుతుందనీ ఆశపడుతుంటారు. ఆశ పడడంలో తప్పు లేదు గాని మంచి జరుగుతుందన్న దానికి ఆధారాలు లేవు. కుంభమేళా శతాబ్దాలుగా కొనసాగుతున్నా ఆధారాలు మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు.అసలు ఈ కుంభమేళాకు మూలాలు ఎక్కడ? అది ఎలా ప్రారంభమైంది? కాలక్రమంలో మార్పులు చేర్పులతో, వక్రీకరణలతో అంధ విశ్వాసాలకు ఎలా ఆలవాలమైందీ? తెలుసుకోవాలంటే సాధారణ శకం ఏడవ శతాబ్దంలోకి వెళ్లాలి. ఆ కాలంలో ఉత్తర భారత దేశాన్ని ఏక రాజ్యాధికారంలోకి తెచ్చిన చక్రవర్తి హర్షుడి గూర్చి తెలుసుకోవాలి. ఆయన "దాన వీరుడు"గా ఎలా గుర్తింపు తెచ్చుకున్నాడో.. తెలుసుకోవాలి! చక్రవర్తి హర్షుడి పేరు మనకు కొత్తేమీ కాదు. చరిత్ర పాఠాల్లో చదువుకున్నదే !సాధారణ శకం 590 647 మధ్య జీవించినవాడు. 606 నుండి 647 వరకు పరిపాలించినవాడు. ఒకవైపు యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, ప్రజలను శాంతియుతంగా పరిపాలించడంలోనూ ఆయన తనకు తానే సాటి అని అనిపించుకున్నవాడు. కుంభమేళా ఈ బౌద్ధ చక్రవర్తి హర్షుడు రూపొందించుకున్న సంప్రదాయం.హర్షుడికి 'శిలాదిత్య' అనే బిరుదు ఉండేది. ఏడవ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన చీనీ యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ రచనల్లో విషయాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన రచనకు తర్వాత కాలంలో హిందీ అనువాదం కూడా అందుబాటులో కొచ్చింది. అందువల్ల ఏమాత్రం అనుమానం లేకుండా, మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. హర్షుడికి యుద్ధ వీరుడిగా ఎంత పేరుందో దాన వీరుడిగా అంతకన్నా ఎక్కువ పేరుంది. దయార్ద్ర హృదయుడు కాబట్టే, ప్రజలు ఆయనను కోరుకుని రాజును చేశారు. తమ ప్రియ బాంధవుడిగా భావించారు. ఆ రోజుల్లో ఆయన చేపట్టిన దానధర్మాలను ఇప్పుడు మనం చేస్తున్న కుంభమేళాకు కొంత సంబంధముంది. ఇప్పుడు మనం చూస్తున్నది వైదిక ధర్మప్రబోధకులు తయారు చేసిన మేళా! హర్షుడు ప్రారంభించినప్పుడు దాని ఉద్దేశం వేరు. హర్షుడి రాజధాని కనౌజ్ (ఉత్తరప్రదేశ్). ఆయన త్రివేణి సంగమానికి వెళ్లి, అక్కడి నుండి అందరికీ దానాలు చేసేవాడు. ఆయన ఇచ్చే దానాలు స్వీకరించాలని జనం దూరదూర ప్రాంతాల నుండి తరలివచ్చేవారు. ఆ ప్రదేశాన్ని 'మహాదానభూమి' అని అనేవారు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. తరువాత స్థానికంగా ఉన్న భిక్షులను, మేధావులను, పండితులను గౌరవించి వారికి కానుకలు ఇచ్చి సాగనంపేవాడు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ అధ్యాపకుల్ని సత్కరించి కానుకలిచ్చేవాడు. ఆ తర్వాత ఇతర మతాలు పాటించేవారిని కూడా పిలిచి, మర్యాద పూర్వకంగా కానుకలు సమర్పించేవాడు. తరువాత వరుసలో విధవరాండ్రు, దుఃఖితులు, దరిద్రులు, రోగులు, అంగవైకల్యం ఉన్నవారు. ప్రార్థనా స్థలాల్లో పని చేసే మహంతులు, పాండాలు, పూజారుల వంటి వారికందరికీ వరుసగా దానాలు చేసేవాడు. తన చేతి వేళ్లకు ఉన్న ఉంగరాలు, మెడలోని రత్నాల హారాలు మొదలైన వాటిని కూడా దానం చేసేవాడు.ప్రజాధనం ప్రజలకు చేరిందంటే అంతకన్నా సార్థకత ఏముంది?" అని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేవాడు. ఇలాంటి విషయాలన్నీ హ్యూన్‌త్సాంగ్ నోట్స్ వల్ల తెలుస్తున్నాయి. హర్షచక్రవర్తి దానగుణం ఏ స్థాయిలో ఉండేదో తెలుసుకోవడానికి ప్రచారంలో ఉన్న ఒక కథను పరిశీలిద్దాం ఒకసారి ఆయన త్రివేణి సంగమం చేరుకుని మహాదాన భూమి నుండి దానాలు చేశాడు. వంటి మీద ఆభరణాలు, చేతి ఉంగరాలు పైన ఉన్న వస్త్రాలు అన్నీ దానం చేశాడు. మొలకు ధోవతి తప్ప ఏమీ మిగలలేదు. అప్పుడు ఒకడు వచ్చి 'రాజా' అని చేయి చాపాడు. అప్పుడు ఇక ఏం చేయాలో తోచక, హర్షుడు పక్కన ఉన్న మహిళను అభ్యర్థించి ఓ కండువా తీసుకున్నాడు. ఆ కండువా తను చుట్టుకుని తన విలువైన ధోవతిని ఆ చేయి చాపి నిలుచున్నవాడికి అందించాడు.ఒంటి మీద ఉన్న గుడ్డలతో సహా ఆయన ప్రజలకు దానం చేసే వాడని ఆ కథ చెపుతుంది. దాని ఆధారంగా వైదిక ప్రబోధకులు నగ్న సన్యాసుల్ని, నాగ బాబాల్ని, అఘోరాల్ని కుంభమేళాలో చేర్చారు. ఉన్నదంతా ప్రజలకు, సమాజానికి దానమివ్వాలని శిలాదిత్య హర్షచక్రవర్తి చెపితే, దాన్ని కుంభమేళాగా మార్చి నీటిలో మునిగితే చాలు సర్వపాపహరణ జరుగుతుందని ఊదరగొట్టారు. హర్షుడు ప్రారంభించిన ఆ సంప్రదాయం ఆయన తర్వాత కూడా కొంత కాలం కొనసాగింది. జమీందారులు, ధనవంతులు, కొందరు ఆ మహాదాన భూమికి వచ్చి, నదీ స్నానాలు చేసి తమ దగ్గరున్న ధనం, బంగారం దానం చేసి వెళ్లేవారు. కాలక్రమంలో దానాలు ఆగిపోయి ఉట్టి స్నానాలు మిగిలాయి.చక్రవర్తి శిలాదిత్య తన కోశాగారంలో ఉన్నదంతా సమాజానికి వివిధ వర్గాల వారికి దానం చేశాడే గానీ, నగ్నంగా ఊరేగలేదు. ఊరేగాలనీ చెప్పలేదు. నదీ స్నానాల వల్ల పుణ్యం వస్తుందని గానీ, పాపాలు పోతాయని గానీ, కోర్కెల తీరతాయని గానీ హర్షుడు తన ప్రజలకు చెప్పలేదు. బౌద్ధ స్థూపం కట్టించి, బౌద్ధ జీవన విధానానికి ప్రాముఖ్య మివ్వాలని చెప్పకనే చెప్పాడు. అదే సమయంలో ఇతర మతస్థుల్ని కూడా సమానంగా ఆదరించాడు. కుల, మత, లింగ, ప్రాంత భేదాలు ఉండకూడదని, అందరూ కలిసి మెలిసి ఉండాలని ఆయన భావించాడు. నదీ స్నానం పేరుతో అందరినీ ఒక్కచోట చేర్చి, ఒక్కటిగా చూడాలని అనుకున్నాడు. తన నుండి దానం స్వీకరించడానికి దూరప్రాంతాల నుండి వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించేవాడు. రాజు అంటే తండ్రి లాంటి వాడని ఆయనకు తెలుసు. అందుకే ప్రజలెవరూ ఆకలికి అలమటించకుండా ఆ మహా మానవ సమూహానికి అన్నం పెట్టే బాధ్యత హర్షుడే తీసుకునేవాడు. ఉన్నవన్నీ ఇతరుల కోసం త్యజించి, సమాజానికి మహోపకారం చేయడమన్నది బౌద్ధ చక్రవర్తి ఇచ్చిన సందేశం.

# ఢిల్లీ ఎన్నికల్లో కమలదళం కొత్త వ్యూహం..
# కాంగ్రెస్‌కు ఓ గుణపాఠం..!

: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ ని ఈసారి ఎలాగైనా ఓడించాలని భారతీయ జనతా పార్టీ కంకణం కట్టుకుంది. దీని కోసం ఎన్నికల్లో అన్ని అస్త్రాలనూ కమలనాథులు ప్రయోగిస్తున్నారు. గత దశాబ్దకాలంలో ఢిల్లీ ఓటర్లు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు భిన్నమైన తీర్పులిస్తున్నారు. మొత్తం 70 స్థానాలున్న అసెంబ్లీలో 2015లో 67, 2020లో 62 సీట్లు ఆమ్ ఆద్మీ పార్టీకి కట్టబెట్టిన ఢిల్లీ ఓటర్లు.. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 7 స్థానాలను బీజేపీకే కట్టబెడుతూ వచ్చారు. కొద్ది నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండి కూటమి లో భాగంగా ఆప్, కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేసినా సరే బీజేపీని నిలువరించలేకపోయాయి. కానీ అసెంబ్లీ ఎన్నికలు అనేసరికి ఓటర్లు ఆప్ వైపే మొగ్గుచూపుతుండడంతో.. బీజేపీ ఈసారి ఎలాగైనా సరే అసెంబ్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడం కోసం ఆ పార్టీకి ధీటుగా ప్రజాకర్షక పథకాలను ప్రకటించింది. అందులో పేద మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, గ్యాస్ సిలిండర్‌పై రూ. 500 సబ్సిడీ, హెూళీ, దీపావళి సమయాల్లో ఉచిత సిలిండర్, గర్భిణీ మహిళలకు రూ 21,000 సహా అనేక హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది. అయితే ఎన్నికల్లో గెలవాలంటే ఇవి మాత్రమే సరిపోవు.. ఇంకా చాలా చాలా వ్యూహాలు కావాలి..

పొత్తులతో చిత్తు చేసేనా?

రాజకీయాల్లో ప్రత్యర్థి బలంగా ఉన్నప్పుడు రెండు, మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం సహజం. తద్వారా వ్యతిరేక ఓటు చీలకుండా అడ్డుకోవచ్చు. కలిసి పోటీ చేసే పార్టీల ఓటుబ్యాంకులు కలిసి ప్రత్యర్థిని ఢీకొట్టవచ్చు. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీలో ఒకప్పుడు పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఉండేది. ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం తర్వాత పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్ ఓటుబ్యాంకును పూర్తిగా తుడిచిపెట్టేసిన ఆమ్ ఆద్మీ పార్టీ.. ఉచిత విద్యుత్తు, ఉచిత నీరు వంటి పథకాలతో న్యూట్రల్ ఓటుబ్యాంకును కూడా కొల్లగొట్టింది. బీజేపీ తన ఓటుబ్యాంకును కాపాడుకుంటున్నప్పటికీ.. విజయానికి అది సరిపోవడం లేదు. అందుకే ఈసారి కేజ్రీవాల్‌కు ధీటుగా పథకాలను ప్రకటించడంతో పాటు సామాజిక, ప్రాంతీయ సమీకరణాలకు కూడా పెద్దపీట వేసింది.ఢిల్లీలో నివసించే జనాభాలో అధికశాతం పూర్వాంచల్ ప్రాంతానికి చెందినవారే. తూర్పు యూపీ, బిహార్, జార?ండ్ ప్రాంత ప్రజలను పూర్వాంచలీలుగా వ్యవహరిస్తారు. ఆ ప్రాంతం నుంచి ఉపాధి కోసం దేశ రాజధానికి వచ్చి స్థిరపడ్డవారు దాదాపు మూడో వంతు ఉన్నారు. అంత పెద్ద సంఖ్యలో ఉన్న పూర్వాంచలీలు ఎటువైపు మొగ్గితే అటు విజయం తథ్యం. పూర్వాంచల్ ప్రజలు ఘనంగా జరుపుకునే మకర సంక్రాంతి పండుగ వేళ ఎన్నికలు రావడంతో ఆ వేడుకల జోరు ఢిల్లీలో పెరిగింది. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతల హడావుడి కూడా పెరిగింది. అంతే కాదు.. పూర్వాంచల్ ప్రాంతంలో బలమైన రాజకీయ పార్టీలను కూడా బీజేపీ రంగంలోకి దించింది. ఢిల్లీ ఎన్నికల్లో ఆ పార్టీలతో బీజేపీకి మద్దతుగా ప్రచారం చేయించడంతోనే సరిపెట్టలేదు. రెండు సీట్లను కేటాయించి ఎన్నికల ప్రక్రియలో భాగస్వామిని కూడా చేసింది. తద్వారా పొత్తు ధర్మం




పాటిస్తూ.. పూర్వాంచల్ ఓటర్ల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తోంది.

కాంగ్రెస్‌కు ఇదొక గుణపాఠం

పొత్తు ధర్మం, మిత్ర ధర్మం పాటించడంలో కాంగ్రెస్ పార్టీ తన కుటిల నీతిని ప్రదర్శిస్తూ మిత్రపక్షాలకు దూరమవుతూ వస్తోంది. తాను కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రమే మిత్రపక్షాలు, లేదంటే వాటి అవసరమే లేదు అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో 3 సీట్లు ఇచ్చి మిత్రధర్మాన్ని చాటుకున్న ఆమ్ ఆద్మీ పార్టీకి, పొరుగు రాష్ట్రం హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎగనామం పెట్టింది. "పొత్తు లేదు.. చిత్తు లేదు ఫో" అంటూ ఆప్‌ను దూరం పెట్టింది. గతంలో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీకి చోటివ్వకుండా ఇలాగే వ్యవహరించింది.ఇక ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌తో కలిసి పోటీ చేసే ప్రసక్తే లేకపోగా.. ఇండియా కూటమిలోని తృణమూల్ కాంగ్రెస్ , సమాజ్?వాదీ పార్టీ కూడా కాంగ్రెస్‌ను కాదని తమ మద్దతు 'ఆప్'కే అని తేల్చి చెప్పాయి. ఇదే సమయంలో బీజేపీ తన మిత్రపక్షాలైన జనతాదళ్ %-% యునైటెడ్ , లోక్ జనశక్తి %-% రామ్ విలాస్ పాశ్వాన్ పార్టీలకు చెరొక సీటు కేటాయించింది. నిజానికి ఆ పార్టీలకు ఢిల్లీలో పోటీ చేసేంత శక్తి, సామర్థ్యాలేవీ లేవు. కానీ పూర్వాంచల్ ప్రాంతంలో ఈ రెండు పార్టీలు బలంగా ఉన్నాయి. పూర్వంచల్ ప్రాంత ప్రజలు ఢిల్లీలో గణనీయమైన సంఖ్యలో ఉన్నందున.. వారిని ఆకట్టుకోవడం కోసం ఈ ఎత్తుగత వేసింది.

బురాడి స్థానంలో జేడీ(యూ) పోటీ చేస్తుండగా.. దేవలీ స్థానం నుంచి ఎల్జేపీ (ఆర్వీ) పోటీ చేస్తోంది. ఈ రెండు పార్టీలు తమ తమ పార్టీ గుర్తులైన బాణం, హెలికాప్టర్‌పై పోటీ చేస్తున్నాయి.

పూర్వాంచలి ఓటర్ల ప్రాముఖ్యత

ఢిల్లీలో పూర్వాంచలి ప్రజల మద్దతు రాజకీయ పార్టీల విజయానికి చాలా కీలకం. కొన్ని నివేదికల ప్రకారం దేశ రాజధానిలోని 70 అసెంబ్లీ స్థానాల్లో 17 స్థానాల్లో పూర్వాంచలిలు లేదా తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందిన ప్రజలు సంఖ్యాపరంగా ఇతర జనాభా కంటే ఎక్కువగా ఉన్నారు. మొత్తం ఢిల్లీ నగర జనాభాలో దాదాపు 30 శాతం మంది పూర్వాంచలీలేనని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పూర్వాంచలిలు ఒకే పార్టీకి సామూహికంగా ఓటు వేస్తారని భావించడానికి లేదు. కులం, మతం, ఇతర అనేక అంశాల ఆధారంగా వారి ఓట్లు చీలిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయినప్పటికీ.. పూర్వాంచలీలు బలమైన ఓటు బ్యాంకుగా రాజకీయ పార్టీలను ఆకర్షిస్తున్నారు. అందుకే బీజేపీ వారిని ఆకట్టుకోడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదు.బీజేపీ నిర్ణయం కేవలం ఢిల్లీ ఎన్నికల వరకే పరిమితం మిఅనుకోడానికి వీల్లేదు. ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ రాష్ట్రీయ జనతాదళ్ , కాంగ్రెస్, వామపక్ష పార్టీల నుంచి ఎన్డీఏ కూటమికి గట్టి సవాలు ఎదురుకానుంది. లక్షల సంఖ్యలో ఢిల్లీలో నివసిస్తున్న బిహారీల మద్దతు కూడగట్టగల్గితే.. అది బిహార్ ఎన్నికల్లోనూ ఉపయోగపడుతుందని కమలదళం భావిస్తోంది.

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్..
# వచ్చే రెండేళ్ల వృద్ధిపై ప్రపంచ బ్యాంక్ అంచనా ఇదే..



కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ ఎన్నో సంస్కరణలు చేపట్టింది.. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది.. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడి.. మరింత వృద్ధి వైపు పయనిస్తోంది.. మందగమనం ఉన్నప్పటికీ.. ముఖ్యంగా మోదీ 3.0 సర్కార్ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా నిర్ణయాలు తీసుకుంటుండటంతో అనేక విషయాల్లో ముందంజలోనే కొనసాగుతోంది.. ఈ క్రమంలోనే.. భారత్ జీడీపీ వృద్ధి అంచనాలపై ప్రపంచ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది.. ప్రపంచ బ్యాంక్ గురువారం నాడు భారతదేశం వృద్ధి అంచనాను %ఖీ%26కి 6.7 శాతంగా అంచనావేసింది.. వచ్చే రెండేళ్లలో దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ఏప్రిల్ 2025 నుంచి ప్రారంభమయ్యే రెండు ఆర్థిక సంవత్సరాల్లో భారత్ ఆర్థిక వృద్ధి 6.7 శాతంగా ఉంటుందని వరల్డ్ బ్యాంక్ ప్రకటించింది.. అయితే 2026 ఆర్థిక సంవత్సరానికి గానూ గతంలో ఇచ్చిన అంచనాలను సవరించనప్పటికీ.. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వృద్ధి అంచనాలను 0.1 శాతం తగ్గిస్తూ అంచనాలను ప్రకటించింది.. ఈ మేరకు గురువారం గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదికను విడుదల చేసింది. ఇందులో భారత్ అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో ఉంటుందని ప్రపంచబ్యాంక్ చెప్పింది.. ప్రభుత్వ సహకారంతో దేశంలో సేవారంగం మరింత విస్తరిస్తుందని వెల్లడించింది.. భారతదేశంలో సేవల రంగం నిరంతర విస్తరణ ఉంటుందని.. తయారీ, వ్యాపారరంగం మరింత పుంజుకుంటుందని అంచనా వేసింది. పెట్టుబడి వృద్ధి స్థిరంగా ఉంటుందని వెల్లడించింది. లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, పన్ను సంస్కరణల ద్వారా వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వ కార్యక్రమాల మద్దతుతో మరింత పెరుగుతుందని ప్రపంచ బ్యాంక్ తన ఫ్లాగ్‌షిప్ గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదికలో పేర్కొంది. అయితే, ప్రపంచబ్యాంక్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధి 6.5 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ఇది పెట్టుడులు మందగించడం, బలహీనమైన తయారీ వృద్ధిని ప్రతిబింబిస్తుందని పేర్కొంది.. గ్లోబల్ ఎకానమీ 2025 %-% 2026 రెండింటిలోనూ 2.7 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేసింది.. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు క్రమంగా తగ్గుతాయని.. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వృద్ధి కూడా రాబోయే రెండేళ్లలో దాదాపు 4 శాతం వద్ద స్థిరంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.

# వచ్చే నెలలో డిప్యూటీ సీఎం గా నారా లోకేష్ ?

నారా లోకేష్ కి ప్రమోషన్ వస్తుందా అది కూడా కేవలం నెల రోజులలో జరుగుతుందా అంటే సాగుతున్న రాజకీయ పరిణామాలు బట్టి చూస్తే అలాగే ఉంది అంటున్నారు. నిజానికి నారా లోకేష్ ఈ రోజుకు టీడీపీలో నంబర్ టూ గా ఉన్నారు. ఆయన స్థానం అక్కడ అత్యంత కీలకం. చంద్రబాబు తరువాత ప్లేస్ లో ఉన్నారు ఆయనను భవిష్యత్తు నేతగా అంతా గురించి గౌరవిస్తున్నారు. / ఈ నేపధ్యంలో నారా లోకేష్ కి ప్రభుత్వంలో అంతే ప్రాధాన్యత దక్కుతోంది. జనసేన మంత్రులు ముగ్గురు బీజేపీ మంత్రి ఒకరు మినహాయించి మిగిలిన 19 మంది మంత్రులు సీనియర్లు జూనియర్లు అన్న తేడా లేకుండా లోకేష్ కి చంద్రబాబు తో సరిసమానంగా గౌరవం ఇస్తున్నారు. ఆ మధ్యన లోకేష్ అమెరికా టూర్ కి వెళ్ళి ఏకంగా పద్దెనిమిది మంది కేబినెట్ మంత్రులు అంతా లోకేష్ ఇంటికి వెళ్ళి మరీ ఆయనను అభినందించి వచ్చారు. అలా చూసుకుంటే ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వంలో కూడా అనధికారికంగా లోకేష్ నే నంబర్ టూ అని అంటారు. ఇక కూటమిలో టీడీపీ భారీ భాగస్వామి. ఆ పార్టీకి 134 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అంటే టోటల్ గా ఉన్న 175 సీట్లలో ఇది 76 శాతం గా చెప్పుకోవాలి. ఈ విధంగా టీడీపీ కూటమిలో అత్యంత బలంగా ఉన్నపుడు నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కావడానికి అడ్డేముంది. నిజానికి చూస్తే అది ఈపాటికే జరిగి తీరాల్సి ఉంది అని అంటున్నారు. పొరుగున ఉన్న తమిళనాడులో అయిన తొలిసారి సీఎం అయిన స్టాలిన్ తొలిసారి మంత్రి అయిన ఉదయనిధికి మూడేళ్ళ వ్యవధిలోనే డిప్యూటీ సీఎం గా ప్రమోషన్ ఇచ్చారు. మరి నాలుగు సార్లు ఏపీకి సీఎం చంద్రబాబు. లోకేష్ చూస్తే రెండోసారి మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారు.అలాంటిది లోకేష్ కి ఏమి తక్కువ అన్నది టీడీపీ తమ్ముళ్లలో వస్తున్న డిమాండ్ గా ఉంది. అంతే కాదు నారా లోకేష్ కుటుంబంలో కూడా ఇదే రకమైన డిమాండ్ వస్తోంది అని అంటున్నారు. ఒక విధంగా నారా కుటుంబం కోరికమేరకు లోకేష్ కి డిప్యూటీ సీఎం పదవి ప్రమోషన్ గా దక్కనుంది అని అంటున్నారు. ఇక ఈ నెలాఖరు నుంచి మాఘమాసం వస్తుంది. ఆ మీదట అన్నీ మంచి రోజులే.




దాంతో ఫిబ్రవరి నెలలో ఒక మంచి ముహూర్తం చూసుకుని నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారు అని అంటున్నారు. ఇదే విషయం టీడీపీలో అతి పెద్ద చర్చగా సాగుతోంది. ఒక విధంగా డిప్యూటీ సీఎం నారా లోకేష్ అవడం ఖాయమని కూడా ప్రచారం హెూరెత్తుతోంది. ఇదిలా ఉంటే టీడీపీ శ్రేణుల మూడ్ ఎలా ఉంది అనడానికి ఒక నిదర్శనంగా కడప జిల్లా సంఘటన చూడాలని అంటున్నారు. కడప జిల్లాలో ఎన్టీఆర్ వర్ధంతి వేళ అక్కడకి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలోనే టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ అయిన శ్రీనివాసరెడ్డి ఇదే విషయం మీద బాబుకు రిక్వెస్ట్ చేశారు. లోకేష్ ని డిప్యూటీ సీఎం గా చేయమని ఆయన కోరడం తో తమ్ముళు అంతా మద్దతు పలికారు. ఇది తమ్ముళ్ల మనసులో ఏముందో అసలు టీడీపీ మదిలో ఏముందో కూడా తెలియచేసే ఉదంతంగా చూస్తున్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ బహిరంగంగా ఈ విధంగా డిమాండ్ చేశారు అంటే కనుక కచ్చితంగా లోకేష్ డిప్యూటీ సీఎం అయి తీరుతారు అని అంటున్నారు. ఇక నారా లోకేష్ కుటుంబం అంతా ఇదే కోరుకుంటున్నారు అని అంటున్నారు. చంద్రబాబు తరువాత నంబర్ టూ ప్రభుత్వంలో కూడా నారా లోకేష్ అన్నది జనాలకు పార్టీ జనాలకు ఒక స్ట్రాంగ్ మెసేజ్ గా వెళ్లాలీ అంటే డిప్యూటీ సీఎం గా లోకేష్ అవడమే బెటర్ అని అంటున్నారు నిజానికి చంద్రబాబుకు నాలుగవ సారి సీఎం అయినా ఆయన గతంలో చూసిన అధికార వైభవమే ఇది అని, ఇంతకంటే ఏదీ లేదు అని అంటున్నారు. ఉమ్మడి ఏపీకే సీఎం గా తొమ్మిదేళ్ళ పాటు తిరుగులేని అధికారాన్ని చలాయించిన చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యారు అంటే అదంతా టీడీపీని చక్కబెట్టడానికి లోకేష్ ని ఎలివేట్ చేయడానికి అన్న మాట కూడా ప్రచారంలో ఉంది. లోకేష్ కూడా గతంతో పోలిస్తే బాగా రాణిస్తున్నారు. ఇదే కరెక్ట్ సమయం అని ఆయనను ముందుగా డిప్యూటీ సీఎం గా ప్రమోట్ చేస్తే ఆ తరువాత సీఎం పదవికి ఆయన ఏ విధమైన ఇబ్బంది లేకుండా డైరెక్ట్ గా చేరుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి మాఘ మాసంలో మంచి ముహూర్తంలో లోకేష్ డిప్యూటీ సీఎం అవుతారు అని అంటున్నారు.

## మూడు గంటలు ఆలస్యంగా అమల్లోకి కాల్పుల విరమణ..




జెరూసలెం : ముగ్గురు బందీలను విడుదల చేయనున్నట్లు హమాస్ పేర్లు ప్రకటించడంతో కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ ప్రకారం మూడు గంటలు ఆలస్యంగా ఒప్పందం ప్రారంభమైంది. స్థానిక కాలమానం ప్రకారం .. ఉదయం 11.45 గంటలకు గాజాలో హమాస్‌తో సంధి ప్రారంభమైనట్లు ఇజ్రాయిల్ ఓ ప్రకటనలో తెలిపింది. 15 నెలలుగా గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష మారణకాండను ఈ ఒప్పందం నిలువరించనుంది.

### ఇజ్రాయిల్ కాల్పుల్లో 13 మంది మృతి

ఒప్పందం ఖరారైన చివరి నిమిషం వరకు ఇజ్రాయిల్ సైన్యం గాజాపై దాడులు చేస్తూనే ఉందని గాజా పౌర రక్షణ సంస్థ తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం .. ఉదయం 8.30 గంటల నుండి ఇజ్రాయిల్ వైమానిక, ఫిరంగి దాడులు జరిపిందని, 13 మంది పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనా వైద్యులు తెలిపారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ఆదేశాల మేరకే గాజా ప్రాంతంలో దాడి కొనసాగిస్తున్నట్లు సైన్యం పేర్కొంది. ఒప్పందం ప్రారంభం కావడానికి గంట ముందు విడుదల చేసిన ఓ ప్రకటనలో .. హమాస్ విడుదల చేయవలసిన బందీల జాబితాను ఇజ్రాయిల్ స్వీకరించే వరకు కాల్పుల విరమణ ఉండదని తాను సైన్యానికి సూచించినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

## నిషేధానికి కొన్ని గంటల ముందే టిక్ టాక్ నిలిపివేత




ప్రముఖ షార్ట్ వీడియా యాప్ టిక్ టాక్ అమెరికాలో తన సేవల్ని నిలిపివేసింది. ఈ విషయాన్ని ఆ సంస్థ స్వయంగా ప్రకటించింది. ఈ మేరకు ఆండ్రాయిడ్, యాపిల్ వినియోగదార్లకు తన సేవలను నిలిపివేస్తున్నట్లు సందేశాలు పంపిస్తోంది. టిక్ టాక్ పై నిషేధం అమలులోకి రానుండటంతో టిక్ టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, నిషేధం అమలులోకి రావడానికి రెండుగంటల ముందే ప్రముఖ యాప్ స్టోర్ల నుంచి తొలగించబడింది. 'అమెరికాలో టిక్ టాక్ ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం జనవరి 19 నుంచి అమల్లోకి రానుండగా, అంతకంటే ముందుగానే ఈస్టర్న్ స్టాండర్డ్ టైమ్ ప్రకారం శనివారం రాత్రి 10.50గంటకు యాపిల్, గూగుల్ యాప్ స్టోర్ లలో ఈ యాప్ ను నిలిపివేశారు. దీంతో ఈ సేవల్ని తాత్కాలికంగా నిలిపివేయనున్నాం' అంటూ టిక్ టాక్ తన వినియోగదారులకు సమాచారం అందించింది. 170 మిలియన్ల అమెరికన్లు ఈ యాప్ ను వినియోగిస్తున్నారు. ఇదిలావుండగా, 2017లో ప్రారంభమైన ఈ టిక్ టాక్ ను భారత్ సహా అనేక దేశాలు నిషేధించాయి. అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లోనూ దీని వినియోగంపై ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో ఇటీవల అమెరికా ప్రతినిధుల సభ ఓ బిల్లుకు ఆమోదం తెలిపింది. చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనని బిల్లులోని సారాంశం. అనంతరం అహెరికా సుప్రీంకోర్టు కూడా టిక్ టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ కు డెడ్ లైన్ విధించింది. జనవరి 19లోగా యూఎస్ టిక్ టాక్ ను విక్రయిస్తారా? లేదా నిషేధాన్ని ఎదుర్కొంటారా? నిర్ణయించుకోవాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో టిక్ టాక్ సేవల్ని నిలిపివేస్తున్నట్లు ఆ సంస్థ తన వినియోగదార్లకు సమాచారం ఇచ్చింది. అయితే ట్రంప్ అధికారంలోకి వచ్చాక టిక్ టాక్ పునరుద్ధరణకు ప్రయత్నించేందుకు చర్చలు జరుపుతామని ఆ సంస్థ తెలిపింది.

## నైజీరియాలో పెట్రోల్ ట్యాంకర్ పేలిన ఘటనలో 70 మంది మృతి



ఉత్తర మధ్య నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలి దాదాపు 70మంది మరణించినట్లు అధికారులు శనివారం ధృవీకరించారు. నైజర్ రాష్ట్రంలోని సులేజా ప్రాంతంలో కొంతమంది జనరేటర్ ఉపయోగించి ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి పెట్రోల్ పంపు చేస్తున్న క్రమంలో ఈ పేలుడు జరిగింది. పెట్రోల్‌ను పంపు చేస్తున్న సిబ్బందితో పాటు చుట్టుపక్కన పదుల మీటర్ల దూరంలో ఉన్నవారు కూడా మరణించినట్లు నైజీరియా అత్యవసర ప్రతిస్పందన ఏజెన్సీ వెల్లడించింది. సహాయక చర్యలు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఆఫ్రికా ఖండంలోనే అత్యంత జనాభా కలిగిన నైజీరియాలో సరుకు రవాణాకు సమర్థవంతమైన రైల్వే వ్యవస్థ లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. గతేడాది సెప్టెంబర్?లో నైజర్ రాష్ట్రంలో పెట్రోల్? ట్యాంకర్?, ట్రక్కు ఢీకొనడం వల్ల దాదాపు 48మంది మృతిచెందారు. నైజీరియా ఫెడరల్ రోడ్ సేఫ్టీ లెక్కల ప్రకారం, 2020లో 1531 పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదాలు సంభవించాయి. ఈ ప్రమాదాల్లో 535 మంది మరణించారు, 1142 మంది గాయపడ్డారు.

## అంతర్జాతీయ జంప్ రోప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన జెష్మి



బ్రహ్మంగారిమఠం : అంతర్జాతీయ జంప్ రోప్ పోటీలలో బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్నటువంటి సి. జెష్మి గోల్డ్ మెడల్ సాధించింది. నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలలో బ్రాంజ్ మెడల్, మహారాష్ట్ర నాందేడ్ లో జరిగిన జాతీయస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించింది. ఇండో నేపాల్ జంపు రోప్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు ఎంపికైంది. జనవరి 5 నుండి 9 వరకు నేపాల్ దేశంలో జరిగిన జంప్ రోప్ పోటీలలో వివిధ దేశాలతో పోటీపడి అండర్ 14 బాలికల సైక్లింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన సి. జెష్మిని తల్లిదండ్రులు చిన్న సుబ్బరాయుడు, జాస్లీన్, బాలికల ప్రధానోపాధ్యాయురాలు, నిర్మలాదేవి, ఎస్ ఏ పి ఈ పుష్పలత, తెలుగు ఉపాధ్యాయుడు కొండారెడ్డి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు జెష్మిని అభినందించారు.

# ఇందిరమ్మ ఇంటికి కటాఫ్.. 1994

**అంతకుముందు ప్రభుత్వ పథకం కింద ఇల్లు పొందినా 'ఇందిరమ్మ'కు అర్హులే**

**ఆ తర్వాత పొందిన వారు అనర్హులు**

**30 ఏళ్లలో నాటి ఇళ్లు శిథిలమై ఉంటాయన్నఅంచనాతో సర్కారు తాజా నిర్ణయం!**



హైదరాబాద్: 'ఇప్పటికే ఓ పర్యాయం పేదల కోసం ప్రభుత్వం కట్టిచ్చే ఇంటిని పొందిన వారు ఇందిరమ్మ పథకంలో ఇంటిని పొందేందుకు అర్హులు కాదు'అని ఇటీవలే స్పష్టం చేసిన ప్రభుత్వం ఇప్పుడు దానికి చిన్న సవరణ చేసింది. 1994 సంవత్సరాన్ని కటాఫ్‌గా నిర్ణయించినట్లు తెలిసింది. 1994కు ముందు ప్రభుత్వ పథకంలో ఇంటిని పొందిన నిరుపేదలు ఇప్పుడు ఇందిరమ్మ పథకంలో కూడా ఇంటి కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం. ఆ కటాఫ్ సంవత్సరం తర్వాత ప్రభుత్వం నుంచి పేదల ఇంటిని పొందిన వారు మాత్రం ఇందిరమ్మ పథకానికి అనర్హులవుతారు.

### ఆ ఇళ్లు శిథిలమై ఉంటాయన్న ఉద్దేశంతో..

రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టి సాచురేషన్ పద్ధతిలో ఇళ్లను మంజూరు చేశారు. 2004 నుంచి పదేళ్ల కాలంలో తెలంగాణలో దాదాపు 19 లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చారు. అప్పట్లో ఈ ఇళ్లను పొందిన వారు ఇప్పుడు ఇందిరమ్మ పథకం కింద మళ్లీ దరఖాస్తు చేసుకోవటానికి వీలు లేదని ప్రభుత్వం ఇప్పటికే చెప్పింది. ఈ పథకం కింద ఇల్లు పొందిన వారి పూర్తి వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నందున, ఆ లబ్ధిదారులకు మళ్లీ ఇల్లు కేటాయించకుండా జాగ్రత్తలు తీసుకు నే అవకాశం ఉంది. ఆధార్ నంబర్‌తో కూడా ఆ వివరాలను అనుసంధానించినందున వడపోత సులభంగా జరుగుతుంది. అంతకుముందు వరకు ప్రభుత్వ పక్షాన ఇలా ఉధృతంగా ఇళ్ల నిర్మాణం జరిగేది కాదు. పరిమిత సంఖ్యలో ఇళ్లను నిర్మించేవారు. 1995కు పూర్వం అర్బన్ పర్మనెంట్ హౌసింగ్, రూరల్ పర్మనెంట్ హౌసింగ్ పేరుతో ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందేది. ఆ సమయంలో గ్రామాల్లో వ్యక్తిగత పెంకుటిల్లు నిర్మించి ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో కూడా వ్యక్తిగత ఇళ్లను నిర్మించారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఆవాస్ యోజన పేరుతో పేదల ఇంటికి ఆర్థిక సాయం అందించింది. ఇలాంటి పథకాల్లో లబ్ధి పొందిన వారు ఇప్పుడు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఆ ఇళ్లు పెంకులతో కూడినవి కావటం, 30 ఏళ్ల సమయం అవటం.. వెరసి అవి శిథిలావస్థకు చేరి ఉంటాయన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మొదటి విడతలో సొంత జాగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించినందున, వీరిని కూడా అర్హుల జాబితాలో చేర్చింది. 1994కు ముందు అలా ఇల్లు పొందిన వారు కూడా అర్హులవుతారు. ఇప్పటికీ ఆ ఇళ్లలోనే ఉంటున్నవారూ దరఖాస్తు చేసుకునేలా వెసులుబాటు కల్పించనున్నట్టు అధికారవర్గాల సమాచారం.

# చర్లపల్లి తరహాలో మరిన్ని స్టేషన్లు..

**తెలంగాణ రైల్వే స్టేషన్లకు ఆధునిక రూపు**

**రూ.2,737 కోట్లతో 40 స్టేషన్లకు ఆధునిక కొత్త భవనాలు**

**అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా అభివృద్ధి**

**నాంపల్లి స్టేషన్ పనులు మొదలు**









హైదరాబాద్: ఆధునిక రైళ్లను పట్టాలెక్కిస్తున్న రైల్వే శాఖ ఇప్పుడు రైల్వే స్టేషన్లకు ఆధునిక రూపు కల్పిం చేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్‌లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లపై ఉన్న భారాన్ని తగ్గించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో నగర శివారులోని చర్లపల్లి స్టేషన్‌కు ఆధునిక భవనాన్ని నిర్మించిన తరహాలో.. రాష్ట్రంలోని ముఖ్య స్టేషన్లను సమూలంగా మార్చనుంది. రాష్ట్రంలో 40 స్టేషన్లకు కొత్త ఆధునిక భవనాలను నిర్మించేందుకు రూ.2,737 కోట్లను మంజూరు చేసింది. అమృత్ భారత్ స్టేషన్లుగా వీటిని గుర్తించిన రైల్వే శాఖ ఈమేరకు ఇటీవల నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం దేశంలోనే పెద్ద స్టేషన్‌లలో ఒకటైన సికింద్రాబాద్ లాంటి స్టేషన్లలో కూడా సరైన వసతులు లేవు. వాటిని ఆధునీకరించకపోవటం, క్రమంగా రద్దీ విపరీతంగా పెరిగిపోవటంతో ప్రయాణికులు చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఒకేసారి నాలుగైదు ముఖ్య రైళ్లు వచ్చిన సమయంలో, వాటిల్లోంచి ఎక్కి దిగే ప్రయాణికులతో పరిసరాలు కిక్కిరిసిపోయి సకాలంలో రైళ్ల వద్దకు చేరుకోలేక అవి వెళ్లిపోతున్న సందర్భాలు నిత్యకృత్యంగా మారాయి. సికింద్రాబాద్ స్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై ఆ సమయంలో ప్రయాణికులు ఎక్కడివారక్కడ నిలిచిపోయేంత రద్దీ ఉంటోంది. చూస్తుండగానే రైళ్లు వెళ్లిపోయి ప్రయాణికులు ఉసూరుమంటున్నారు. ఇక టికెట్ల జారీ, నిరీక్షణ సమయం, వీల్ చైర్లు, టాయిలెట్లు, ప్లాట్‌ఫామ్స్ మారే సమయం.. ఇలా అన్నీ ఇబ్బందులే. పెద్ద స్టేషన్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే, చిన్నవాటిల్లో సమస్యలు మరింత తీవ్రంగా ఉంటున్నాయి. వీటన్నింటినీ పరిష్కరించటంతోపాటు కొత్త వసతులు కల్పిం చటమే ఈ పథకం ఉద్దేశం. సాధారణ మరమ్మతులు కాకుండా, విమానాశ్రయ తరహాలో ఆకృతి ఇస్తూ ఆధునిక రూపు కల్పించాలన్నది ప్రధాని మోదీ ఆదేశం. విశాలమైన పార్కింగ్ ప్రాంతం, హైలెవల్ ప్లాట్‌ఫామ్స్, ఆధునిక వెయిటింగ్ హాల్స్, అవసరమైన చోట్ల ఎస్కలేటర్లు, వేగంగా టికెట్లు జారీ అయ్యేలా కౌంటర్లు, సరికొత్త అనౌన్స్‌మెంట్ వ్యవస్థ, సోలార్ విద్యుత్ ఏర్పాట్లు, విశాలమైన పార్కింగ్ లాట్స్, విశాలమైన అప్రోచ్ రోడ్లు, భద్రతా స్కానింగ్ సెంటర్లు, ఆకర్షణీయమైన భవనం.. ఇలా అన్ని వసతులతో ఇవి ఆకట్టుకుంటాయి.

### 14 స్టేషన్లకు ఆధునిక హంగులు

అమృత్‌భారత్‌లో చోటు దక్కించుకున్న స్టేషన్లలో 14 హైదరాబాద్‌కు చెందినవే కావటం విశేషం. అమృత్‌భారత్‌లో భాగమైనప్పటికీ, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, చర్లపల్లి స్టేషన్లను భారీ ప్రాజెక్టుల కోటాలో ఉంచారు. వీటికి భారీ నిధులు కేటాయించారు. రూ.430 కోట్లతో మినీ ఎయిర్‌పోర్టు తరహాలో రూపుదిద్దుకున్న చర్లపల్లి టెర్మినల్‌ను ఇటీవలే ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రస్తు తం వేగంగా పనులు జరుపుకొంటున్న సికింద్రాబాద్, ఇటీవలే పనులు మొదలైన నాంపల్లి, త్వరలో పనులు ప్రారంభించుకోనున్న కాచిగూడ స్టేషన్లకు భారీగా నిధులు కేటాయించారు. ఇప్పటికే రూ.700 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్‌కు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ భవనాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. మరో ఏడాదిన్నరలో ఇది పూర్తి కానుంది. ఈ ఏడాది డిసెంబరు నాటికి కొత్త భవనం అందుబాటులోకి రావాల్సి ఉన్నా, సకాలంలో పనులు పూర్తయ్యేలా లేవు. దీంతో వచ్చే ఏడాది జూలై నాటికి సిద్ధమవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీని పనులు కొలిక్కి వస్తున్న తరుణంలో, నగరంలో మరో ముఖ్య స్టేషన్ అయిన నాంపల్లి (హైదరాబాద్) స్టేషన్ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పాత క్వార్టర్ భవనాలు, చుట్టూ గోడలు కూల్చి వేశారు. ప్రధాన నిర్మాణం త్వరలో ప్రారంభం కానుంది. ఈ స్టేషన్ భవనానికి రూ.327.27 కోట్లు కేటాయించారు.

### కొత్త రూపు సంతరించుకోనున్న స్టేషన్లు ఇవే..

చర్లపల్లితోపాటు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లి, హఫీజ్‌పేట, హైటెక్‌సిటీ, ఉప్పుగూడ, మలక్‌పేట, మల్కాజిగిరి, బేగంపేట, మేడ్చల్, యాకుత్‌పురా, ఉందానగర్, ఆదిలాబాద్, భద్రాచలం రోడ్, జనగామ, కామారెడ్డి, కరీంనగర్, కాజీపేట జంక్షన్, ఖమ్మం, మధిర, మహబూబ్‌నగర్, నిజామాబాద్, రామగుండం, తాండూరు, జహీరాబాద్, యాదాద్రి, బాసర, గద్వాల, జడ్చర్ల, మంచిర్యాల, మెదక్, మిర్యాలగూడ, నల్లగొండ, పెద్దపల్లి, షాద్‌నగర్, వికారాబాద్, వరంగల్, జోగుళాంబ.

# పేలిన పెట్రోల్ ట్యాంకర్.. 70 మంది మృతి



అబుజా : నైజీరియా లో ఘోర ప్రమాదం సంభవించింది. పెట్రోల్ ట్యాంకర్ పేలి 70 మంది దుర్మరణం చెందారు. మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని అక్కడి అధికారులు ప్రకటించారు. నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌ఈఎంఏ) అధికారిక ప్రకటన మేరకు.. శనివారం నార్త్ సెంట్రల్ నైజీరియా నైజర్ రాష్ట్రం లో అక్రమంగా ఇంధనాన్ని తరలించే సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు ఎన్‌ఈఎంఏ అధికారులు నిర్ధారించారు. అగంతకులు జనరేటర్ సాయంతో ఒక పెట్రోల్ ట్యాంకర్ నుంచి మరో పెట్రల్ ట్యాంకర్‌లోకి పెట్రోల్‌ను నింపి ప్రయత్నం చేశారు. అయితే, ఆ సమయంలో ఒక్కసారి జనరేటర్ పేలడంతో భారీ ప్రాణ నష్టం సంభవించింది. పేలుడు ధాటికి మంటలు చెలరేగి భారీ శబ్దాలు రావడం.. స్థానికుల ఆర్తనాదాలతో భయంకరంగా పరిస్థితి మారిపోయింది. అక్కడికక్కడే పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోగా కాలిన గాయాలతో మరికొందరు విలవిల్లాడారు. పేలుడు ప్రమాదంపై సమాచారం అందుకున్న రెస్క్యూ సహాయ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాద బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించాయి. అయితే, భారీ స్థాయిలో ఎగిసి పడిన మంటల కారణంగా బాధితుల్ని ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్న పలువురు రెస్క్యూ సిబ్బంది సైతం అగ్నికి ఆహుతైనట్లు ఎన్‌ఈఎంఏ అధికార ప్రతినిధి హుస్సేన్ ఇసా తెలిపారు.

### ప్రమాదాలు సర్వసాధారణం

నైజీరియాలో ఇటువంటి ప్రమాదాలు సర్వసాధారణంగా జరుగుతుంటాయని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. నైజీరియాలో అస్థవ్యస్థంగా ఉన్న రైల్వే వ్యవస్థ కారణంగా ఎక్కువ శాతం మంది ప్రజలు రోడ్డు రవాణాను వినియోగించుకుంటున్నారు. పలుమార్లు అక్రమ ఇంధన రవాణా కారణంగా తరుచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు వెలుగులోకి వచ్చినట్లు నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

### గతేడాది ఇదే రాష్ట్రంలో

గతేడాది సెప్టెంబరులో ఇదే తరహా దుర్ఘటన జరిగింది. నైజర్ రాష్ట్రంలో పశువులను తరలిస్తున్న ట్రక్కును పెట్రోల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో 48 మందికి పైగా మరణించారు. నైజీరియా ఫెడరల్ రోడ్ సేఫ్టీ గణాంకాల ప్రకారం.. 2020లోనే 1,531 పెట్రోల్ ట్యాంకర్లు పేలాయి. ఫలితంగా 535 మరణించగా, 1,100 మందికి



పైగా గాయాలు అయ్యాయి. ఇలాంటి ఘటనల వల్ల ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలను పాటించాలని అధికారులు కోరుతున్నారు. అయినప్పటికీ పలువురు అక్రమంగా ఇంధనాన్ని తరలిస్తూ ప్రాణాల్ని ఫణంగా పెడుతున్నారు.

# కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా లో ఆదివారం(జనవరి19) అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అక్కడి సెక్టార్ 19లో భక్తులు, సాధువుల కోసం వేసిన గుడారాల్లో రెండు వంట గ్యాస్ సిలిండర్లు ప్రమాదవశాత్తు పేలి మంటలు చెలరేగాయి. దీంతో గుడారాల్లోని భక్తులు భయంతో పరుగులు తీశారు. మొత్తం ముప్పై దాకా గుడారాలు మంటల్లో దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. మంటల ధాటికి గుడారాల్లో ఉన్న వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. కుంభమేళాకు ఆదివారం ఒక్కరోజు 17 లక్షల మంది భక్తులు విచ్చేశారు. ఇప్పటివరకు 7 కోట్లకుపైగా భక్తులు కుంభమేళాకు విచ్చేసి పవిత్ర స్నానమాచరించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. ఆదివారం రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ మహా కుంభమేళాలో పుణ్య స్నానం చేశారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా తెలియజేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం సంగమంలో స్నానం చేసి, మహా కుంభమేళాను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ప్రశంసించారు.

## అది సైఫ్ అలీఖాన్ ఇల్లు అని తెలీదు: అజిత్ పవార్




ముంబై: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై జరిగిన దాడి ప్రత్యేకంగా టార్గెట్ చేసిన దాడి కాదని స్పష్టం చేశారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్. అతనొక దొంగ అని, కేవలం దొంగతనం కోసమే సైఫ్ ఇంటికి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఆ దొంగ బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తి అని, అతను దొంగతనంలో భాగంగానే ఆ ఇంట్లో చొరబడినట్లు తెలిపారు. అసలు అది సైఫ్ ఇల్లు అనే విషయం ఆ దొంగకు తెలీదన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీలు తమ ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగిందని వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. ముంబైలో లా అండ్ ఆర్డర్ విఫలమైందంటూ ప్రత్యర్థి పార్టీలు పదే పదే ఆరోపణలు చేయడం తగదన్నారు. 'అతను బంగ్లాదేశ్ నుంచి ముంబైకి వచ్చాడు. తొలుత కోల్‌కతాకు చేరుకుని ఆ తర్వాత ముంబై కి వచ్చాడు. దొంగతనం కోసం ఒక ఇంటిని ఎంచుకున్నాడు. అది సైఫ్ అలీఖాన్ ఇల్లు అనే విషయం అతనికి తెలీదు. ఈ ఘటనను అడ్డుపెట్టుకుని మాపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం' అని అజిత్ పవార్ మండిపడ్డారు. కాగా, సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడింది బంగ్లాదేశీయుడని ముంబై పోలీసులు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. గత అర్ధరాత్రి నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నిందితుడి పేరు విజయ్ దాస్ అని ముందుగా ప్రచారం జరిగింది. దీంతో ఈ ఉదయం మీడియా సమావేశం నిర్వహించిన ముంబై డీసీపీ జోన్ 9 దీక్షిత్ గెడం పూర్తి వివరాలు వెల్లడించారు. నిందితుడి పేరు మహ్మద్ షరీఫుల్ షెహజాద్. విజయ్ దాస్‌గా అందరికీ తన పేరును చెప్పుకుంటున్నాడు. ఆరు నెలల కిందట నకిలీ పత్రాలతో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి చొరబడ్డాడు. నగరంలో మారు పేర్లతో తిరుగుతూ చిన్న చిన్న పనులు చేసుకుంటున్నాడు. కొన్నాళ్లుగా నగరంలోని ఓ బార్‌లో వెయిటర్‌గా పని చేస్తున్నాడు. దొంగతనం కోసమే నటుడు సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడ్డాడు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక ఆధారాలను స్వాధీనం చేసుకున్నాం. కొన్ని రోజుల పాటు ఓ హౌస్ కీపింగ్ ఏజెన్సీలో పని చేశాడు. ఆ టైంలోనే సైఫ్ ఇంటికి వెళ్లినట్లు అనుమానాలున్నాయి. ప్రస్తుతం ఖర్ పోలీస్ స్టేషన్‌లో అతని విచారణ జరుగుతోందని తెలిపారాయన. కాగా.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేసిన నిందితుడిని ముంబై పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. థానే కాసర్వదవల్లి ఎస్టేట్‌లోని మెట్రో నిర్మాణ స్థలంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించారు. "జనవరి 16వ తేదీ తెల్లవారుజామున 2 గంటలకు సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగ్గా, దానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందతుడ్ని అరెస్ట్ చేశారు.

## బీజేపీ గూండాలతో కేజ్రీవాల్‌ను చంపించే ప్రయత్నం




న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై దాడి జరిగిన దరిమిలా ముఖ్యమంత్రి ఆతిశీ ఈ ఘటనకు కారణం బీజేపీ అంటూ, ఆ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌ను చంపడానికి భారతీయ జనతా పార్టీ శిక్షణ పొందిన గూండాలను పంపిందని ఆమె ఆరోపించారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీజేపీ ఇలా చేస్తున్నదని స్పష్టమవుతోందన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి మీడియాతో మాట్లాడుతూ, అరవింద్ కేజ్రీవాల్ ను చంపడానికి నేరస్తులు, గూండాలను పంపినట్లు స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. ఈ దాడిలో పాల్గొన్న రోహిత్ త్యాగి అని, అతను ఎప్పుడూ బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ పక్కనే ఉంటాడన్నారు. ఆయన పర్వేష్ వర్మ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నాడన్నారు. ఈ కేసులో నిందితునిగా ఉన్న వ్యక్తిపై 2011లో దొంగతనం కేసు, హత్యాయత్నం కేసు నమోదయ్యాయని, ఈ నేరానికి అతనికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించే నిబంధన ఉందని ఆతిశీ పేర్కొన్నారు. దాడిలో పాల్గొన్న మూడవ వ్యక్తి సుమిత్ అని, అతనిపై దొంగతనం, దోపిడీ, హత్యాయత్నం కేసులు నడుస్తున్నాయన్నారు. శనివారం అరవింద్ కేజ్రీవాల్ పై దాడి చేసిన ముగ్గురు గూండాలు సాధారణ బీజేపీ కార్యకర్తలు కాదని, శిక్షణ పొందిన గూండాలు, నేరస్తులని.. వారిపై నమోదైన కేసులను చూస్తే తెలుస్తుందని ఆతిశీ పేర్కొన్నారు. దీనిని చూస్తుంటే ఎన్నికల భయంతో బీజేపీ ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్‌ను చంపడానికి ప్రయత్నిస్తోందని స్పష్టంగా తెలుస్తున్నదని ఆమె ఆరోపించారు. ఈ ప్రమాదం తర్వాత కూడా ఎన్నికల సంఘం ఏమీ స్పందించలేదని ఆతిశీ పేర్కొన్నారు. ఈ సమయంలో ఎన్నికల కమిషన్ కు గరిష్ట అధికారం ఉన్నప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ ఘటనపై ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. ఈ కిల్లర్ తరహా వ్యక్తులు బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ కోసం ప్రచారం చేయడానికి వచ్చారా లేదా అరవింద్ కేజ్రీవాల్‌ను చంపడానికి వచ్చారా? అని ప్రశ్నించారు. వారు ఢిల్లీకి ఎందుకు వచ్చారు? అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రతిరోజూ దాడి జరుగుతోందని, తాజాగా జరిగిన ఘటన అరవింద్ కేజ్రీవాల్ హత్యకు జరిగిన కుట్ర అని సంజయ్‌సింగ్ ఆరోపించారు.

## రాహుల్ గాంధీపై మరో ఎఫ్ఐఆర్



గువహటి : కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు అస్సాం రాజధాని గువహటిలోని పాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. బిఎన్ఎస్ సెక్షన్ 152, 197 (1)డి ప్రకారం.. దేశ సార్వభౌమత్వం, ఐక్యత మరియు సమగ్రతకు హాని కలిగించే చర్యలు కింద నాన్‌బెయిలబుల్ కేసు నమోదైంది. దేశంతోనూ కాంగ్రెస్ పోరాడుతోందని ఇటీవల రాహుల్ గాంధీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఈనెల 15న కాంగ్రెస్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన సమయంలో ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నేతగా, ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి ఉందని, దానికి బదులుగా ఆయన అబద్ధాలు వ్యాప్తి చేసి దేశ ఐక్యతను, సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని చాటియా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు వాక్ స్వాతంత్ర్య పరిమితులను దాటాయని, అవి జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతితో పాటు, వేర్పాటువాద భావాలు కలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు.

# సంజయ్ రాయ్ దోషి

### ఆర్‌జి కర్ ఆస్పత్రి కేసులో వెలువడిన తీర్పు
### 20న శిక్ష విధిస్తానన్న న్యాయమూర్తి
### కన్నీటిపర్యంతమైన బాధితురాలి తల్లిదండ్రులు
### మిగిలిన వారి సంగతేంటి : బాధితురాలి తల్లి




కోల్‌కతా: దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఆర్‌జి కార్ ఆస్పత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య కేసులో సంజయ్ రాయ్‌ను దోషిగా సీల్దాలోని అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు శనివారం నిర్ధారించింది. 20వ తేదీన శిక్షను విధించనున్నట్లు న్యాయమూర్తి అనిర్బన్ దాస్ తెలిపారు. ఆ సమయంలో నిందితుడు, బాధితురాలి తల్లిదండ్రులు కోర్టు రూమ్‌లోనే వున్నారు. సిబిఐ అందజేసిన సాక్ష్యాధారాల ఆధారంగా సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చినట్లు కోర్టు తెలిపింది. గతేడాది ఆగస్టు 9న ఆస్పత్రిలోకి ప్రవేశించిన నిందితుడు బాధితురాలిని హత్య చేసి ఆపై లైంగిక దాడికి పాల్పడ్డాడని న్యాయమూర్తి తెలిపారు. ఈ దారుణానికి మరణశిక్ష లేదా యావజ్జీవ శిక్ష విధించే అవకాశముందని చెప్పారు. భారత న్యాయ సంహితలోని సెక్షన్లు 64, 66, 103(1) కింద నిందితుడిని దోషిగా నిర్ధారించినట్లు న్యాయమూర్తి దాస్ చెప్పారు. కోర్టు గదిలో తీర్పు చదువుతుండగా, కాగా తాను ఈ నేరం చేయలేదంటూ సంజయ్ రాయ్ కోర్టులో చెప్పాడు. "నేను ఇది చేయలేదు. ఇలా చేసిన వారు వున్నారు, వారినెందుకు పట్టుకోలేదు?" అని ప్రశ్నించాడు. శిక్ష విధించే ముందు సోమవారం మాట్లాడేందుకు అవకాశమిస్తామని సంజయ్ రాయ్‌కు న్యాయమూర్తి చెప్పారు. తీర్పు చెప్పిన వెంటనే బాధితురాలి తల్లిదండ్రులు కోర్టు గదిలోనే కన్నీటి పర్యంతమయ్యారు. 'మేం మీపై వుంచిన విశ్వాసానికి తగ్గట్టుగా మీరు వ్యవహరించారు.' అని బాధితురాలి తండ్రి వ్యాఖ్యానించారు. తీర్పు వెలువడేందుకు ముందు కోర్టు వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. అక్కడ ప్రజలు గుమిగూడేందుకు పోలీసులు అనుమతినివ్వనప్పటికీ సీల్దా కోర్టు కాంప్లెక్స్ వెలుపల పెద్ద సంఖ్యలో జనాలు మూగారు. కోర్టు తీర్పు కోసం వారు ఆతృతగా ఎదురుచూడడం కనిపించింది. ఈ నేరానికి సంజయ్ రాయ్ ఒక్కడే బాధ్యుడని తాము విశ్వసించడం లేదని అక్కడ గుమిగూడిన జనాల్లోని జూనియర్ డాక్టర్లు వ్యాఖ్యానించారు. తొలుత ఈ నేరాన్ని కప్పిపుచ్చడానికి పశ్చిమ బెంగాల్ పోలీసులు ప్రయత్నిస్తున్నారని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. దాంతో పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసులు సిబిఐకి బదిలీ చేశారు. పోలీసు వలంటీర్, ప్రధాన నిందితుడైన సంజయ్ రాయ్ పేరును మాత్రమే చార్జిషీట్‌లో పేర్కొంటూ అక్టోబరు 7న సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. సామూహిక అత్యాచారం అన్న అంశాన్నే ఆ ఛార్జిషీట్‌లో ప్రస్తావించలేదు. ఆగస్టు 9వ తేదీన ఆస్పత్రిలోని సెమినార్ రూమ్ నుండి బాధితురాలి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిసిటివి ఫుటేజ్ ప్రాతిపదికన 10వ తేదీన కోల్‌కతా పోలీసులు సంజయ్ రాయ్‌ను అరెస్టు చేశారు. తర్వాత కేసు సిబిఐకి బదిలీ అయింది. సాక్ష్యాధారాలు కింద 11 వస్తువులను సిబిఐ తన చార్జిషీట్‌లో పేర్కొంది. వీటిని చూస్తుంటే ఈ నేరంలో సంజయ్ రాయ్ పాత్ర వుందని నిర్ధారించబడుతోందని పేర్కొంది. సిసిటివి ఫుటేజ్ చూసినట్లైతే సంజయ్ రాయ్ సంఘటనా స్థలంలోకి రావడం వెళ్ళడం కనిపిస్తోంది. ఆస్పత్రిలో రాత్రిపూట విధుల్లో వున్న జూనియన్ వైద్యురాలిపై ఇంతటి ఘాతుకానికి ఒడిగట్టడం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. కోల్‌కతా సహా రాష్ట్రవ్యాప్తంగానూ, దేశవ్యాప్తంగానూ విస్తృతంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సంఘటన జరిగిన తర్వాత కూడా పశ్చిమ బెంగాల్‌లో నెలల తరబడి నిరసనలు, ఆందోళనలు కొనసాగాయి. ఈ కేసులో ఆర్‌జి కర్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్‌చార్జి అభిజిత్ మండల్‌లను కూడా తొలుత అరెస్టు చేశారు. సాక్ష్యాధారాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసుకోవడంలో జాప్యం చేశారని అభియోగాలు కూడా వారిపై నమోదు చేశారు. అరెస్టయిన 90 రోజుల్లో వారిపై అనుబంధ చార్జిషీట్‌ను నమోదు చేయకపోవడంతో ప్రత్యేక న్యాయస్థానంలో వారికి బెయిల్ లభించింది.

మిగిలినవారి సంగతేంటి? : బాధితురాలి తల్లి

దర్యాప్తు సగమే పూర్తయిందని బాధితురాలి తల్లి వ్యాఖ్యానించారు. ఈ నేరంలో పాలుపంచుకున్న వారిలో ఇంకా చాలామంది స్వేచ్ఛగా తిరుగుతున్నారని బాధితురాలి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో న్యాయం జరిగేవరకు పోరాడతామన్నారు.

# ద్రోహభాషణం



వాళ్లు అలా మాట్లాడటం ఆశ్చర్యం అనిపించదు. వాళ్లలానే మాట్లాడుతారు. కానీ అశేష భారత ప్రజలు వాటినంగీకరించరు. న్యాయము, చట్టము, రాజ్యాంగము, ప్రజాస్వామ్య వ్యవస్థా ఏవీ కూడా ఒప్పుకోవు! అయినా వాళ్ల చరిత్ర పుట్టుక తెలిసిన వాళ్లకు ఈ మాటలు కొత్తేమీ కాదు. ఒక్కొక్క అడుగూ వేసుకుంటూ, ఒక్కొక్క ప్రజాస్వామిక సంస్థనీ తొక్కుకుంటూ ఇపుడు స్వాతంత్ర్యం, రాజ్యాంగం మీదకీ వచ్చేస్తున్నారు. ఇప్పుడీ అనాగరిక సంభాషణలను నిర్భయంగా పలుకుతున్నారు. నిలువరించి, నిలేయకపోతే ఎంతకైనా తెగించే అవకాశమూ ఉంది. జాగరూకులమై ఉండాలి మనమిప్పుడు. లేకుంటే ప్రమాదం వెన్నంటుతుంది. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బయి ఐదేండ్లయిన సందర్భంగా ఆజాదీ అమృత మహోత్సవాలు జరుపుకుని నడుస్తున్న వేళ, ఇది స్వాతంత్ర్యమేకాదని గుర్తించ నిరాకరించడం ఈ దేశభక్త నాయకునికి ఎలా సాధ్యమయింది! ఈ మధ్య రాష్ట్రీయ స్వయం సేవక సంఘం అధిపతి మోహన్ భగవత్ మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న వచ్చింది అసలు స్వాతంత్ర్యం కాదని, 2024 జనవరి 22న అయోధ్యలో రామమందిర ప్రతిష్టాపన తోనే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నాడు. అంతేకాదు, రాముడు, కృష్ణుడు, శివుడు కేవలం దేవుళ్లే కాదు, మన నాగరికతా విలువలకు, సనాతన ధర్మానికి గుర్తులు అని బోధించారు. రెండు విలువల మధ్య యుద్ధం జరిగి విజయం పొందిన సందర్భం అని సెలవిచ్చారు. ఇది అత్యంత దారుణమైన విషయం. రాముడు, కృష్ణుడు, శివుడు ఇంకా ముప్పది మూడు కోట్ల దేవుళ్లు ఉండవచ్చు గాక, వారిని విశ్వాసాల మేరకు ఆరాధించనూవచ్చు. కానీ వారికి గుడులను నిర్మించడానికి, విగ్రహాలు ప్రతిష్టించడానికీ, మన దేశ స్వాతంత్ర్యానికి ముడివేయటం అసంబద్ధమైన వాదం మాత్రమే. ఒక దేవుని గుడిని కూలగొట్టి, మరో దేవునికి గుడి కట్టడం స్వాతంత్ర్యం ఎలా అవుతుంది! అంతేకాదు, ఈ వాదన మనం ఇంతకాలంగా అనుభవిస్తున్న స్వేచ్ఛను, ఆధునిక ప్రజాస్వామిక విధానాన్ని, రాజ్యాంగ విలువలను అపహాస్యం చేసినట్టేకదా! రెండువందల యేండ్ల ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి పొందేందుకు ప్రజలు పోరాడిన చరిత్రనంతా చులకన చేయటం వారికే చెల్లింది. ఎంతోమంది యోధులు తమ జీవితాలను త్యాగం చేశారు. ప్రాణాలిచ్చారు. ఉరికంభాలెక్కారు. ఆఖరికి స్వేచ్ఛను సాధించారు. ఎలాంటి పాలన కావాలో ఆలోచించి ప్రజాస్వామిక విలువలతో కూడిన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వీటన్నింటినీ ఒక్కమాటతో తిరస్కరిస్తారా! ప్రాణత్యాగాలను విస్మరించి, స్వాతంత్ర్యాన్నే కించపరుస్తారా! అవును, మీరు రాజుల కాలంనాటి బానిస భావాల వారసులు. నేటి ఆధునిక ప్రజాస్వామిక విలువలంటే చిర్రెత్తుకొస్తారు. మనుధర్మం తప్ప రాజ్యాంగమంటే మీకు ద్వేషం. మొన్న మొన్నటి వరకూ మన మూడు రంగుల జెండాను కూడా ఎగరేయడానికి పూనుకోలేదు కదా! ఎందుకెగరేస్తారులే! అసలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటే కదా! కాదు కాదు, ఆ పోరాటానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారికి వంతపాడిన వారసులు మీరనే విషయం ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాం. పోరాడటం, త్యాగం చేయటం మీకు గిట్టని విషయం. ఒక్కసారి చరిత్రను చూడండి. లక్షలాది మంది ప్రజలు కుల, మత, ప్రాంత భేదాలేవీ లేక ఐక్యంగా పోరాడి పొందిన ఫలితాన్నే ఈ భగవత్, వారి వారసులూ అనుభవిస్తున్నారు. చరిత్రనూ తొక్కేయాలని చూస్తున్నారు. భిన్నమతాల వారు వీరులుగా పోరాడి మనకు స్వాతంత్ర్యాన్ని ఇచ్చిపోయారు. మీరేమో మతతత్వ కళ్లతో చూసి మాట్లాడుతున్నారు. పాశ్చాత్య దేశాల ఫాసిస్టు ఉద్యమాల నుండి ప్రేరణ పొందిన సంఘ్ సేవకులు ప్రజాస్వామ్యాన్నీ, స్వేచ్ఛను భరించడం కష్టంగానే ఉంటుంది మరి! స్వేచ్ఛ కోసం జరిగిన సమరంలో అసలు పాల్గొనని వారి మాటలు ఇంతకన్నా గొప్పగా ఏం ఉంటాయి. చెప్పుకోవటానికి సచ్చరిత్రే లేనివాళ్లు హీనులుగా మిగిలిపోకతప్పదు. మోహన్ భగవత్ మాటలు తేలికగా తీసుకుంటే మోసపోతాము. అవి వారి భవిష్యత్ ఆచరణలో భాగంగా చెప్పిన మాటలు. మన రాజ్యాంగాన్ని, దాని విలువలను పక్కనపెట్టి సనాతన ధర్మం పేర మనుధర్మాన్ని తీసుకురావాలనే ప్రయత్నంలోంచి వచ్చిన మాటలవి. దేశభక్తి గురించి పెద్ద పెద్ద మాటలు చెప్పే వీళ్ల అసలు దేశభక్తి ఇది. దేశం కోసం ప్రాణాలర్పించిన వారిని కించపరచడం, దేశ స్వాతంత్ర్యాన్ని గుర్తించ నిరాకరించడం వీరి నైజం. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. చైతన్యంతో తిప్పికొట్టాలి.

# గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఆకాంక్ష






గ్రీన్‌లాండ్‌ను ఎంతకైనా కొనుగోలు చేస్తానని కాబోయే అధ్యక్షుడు ట్రంప్ పదేపదే హెచ్చరించడంతో డానిష్ రాజ్యాలు అప్రమత్తం కావడమే కాక, ఐక్యంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఆ దేశాలకు ఏర్పడింది. 57,000 మంది జనాభాతో ప్రపంచంలోనే అతి పెద్దదైన ద్వీపకలం గ్రీన్‌లాండ్. ఇది డెన్మార్క్ ప్రభుత్వ నియంత్రణలోని స్వయంపాలిత భూభాగం. అక్కడి పార్లమెంటే వాణిజ్య పన్నులు, ఇమ్మిగ్రేషన్ (వలస విధానం), గనులు, తదితర స్వదేశీ వ్యవహారాల నిర్వహణతోపాటు, మిలిటరీ విధానాలు, పర్యవేక్షణ వంటి విదేశీ వ్యవహారాలు నిర్వహిస్తుంది. 18వ శతాబ్దంలో ఆర్కిటిక్ ద్వీపం డేన్స్ వలస పాలకుల అధీనంలో ఉండేది. ఆ సమయంలో ఐరోపాతో సమన్వయం పాటించేది. భౌగోళికంగా ఉత్తర అమెరికా ఖండంలో ఇదో భాగం. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీ ముట్టడిలో డెన్మార్క్ ఉన్నప్పుడు అమెరికా స్వల్పంగా దీనిని ఆక్రమించి రక్షించింది. యుద్ధం తరువాత దీని ప్రాంతీయ భౌగోళిక రాజకీయ ప్రాధాన్యతను అమెరికా గుర్తించింది. ఈ గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ నుంచి కొనుగోలు చేయడానికి ప్రయత్నించగా, డెన్మార్క్ తిరస్కరించింది. అప్పటి నుంచి డానిష్ రాజ్యంలో ఒక భాగంగా కొనసాగుతున్న గ్రీన్‌లాండ్‌కు 1979లో హోమ్‌రూల్ కూడా మంజూరైంది. ఈ ద్వీపంపై అమెరికా విమాన స్థావరాన్ని నిర్వహిస్తున్నా ఈ ద్వీపంపై పూర్తి స్వాతంత్ర్యం సాధించాలన్న లక్షంతో డెన్మార్క్ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. గ్రీన్‌లాండ్‌లో వలసపాలకుల అవశేషాలను తొలగించడమే తదుపరి చర్యగా గ్రీన్‌లాండ్ ప్రధాని ముటెఎగెడే కొత్త సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా ప్రస్తావించారు. ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా తొలిసారి పాలించినప్పుడు గ్రీన్‌లాండ్ కొనుగోలు వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడు రెండోసారి అధ్యక్షునిగా వచ్చాక గ్రీన్‌లాండ్ కొనుగోలు అంశం సీరియస్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. జాతీయ భద్రత, ప్రపంచం మొత్తం మీద స్వేచ్ఛ, తదితర ప్రయోజనాల దృష్ట్యా గ్రీన్‌లాండ్‌పై నియంత్రణ అధికారం తప్పనిసరిగా ఉండాలని అమెరికా ఆశిస్తున్నట్టు ట్రంప్ గత డిసెంబర్‌లో వెల్లడించారు. ఆ ప్రకటన తరువాత ట్రంప్ కుమారుడు, జూనియర్ ట్రంప్ ఒక ప్రైవేట్ వ్యక్తిగా గ్రీన్‌లాండ్‌ను సందర్శించారు. అయితే గ్రీన్‌లాండ్, డానిష్ ప్రధానులిద్దరూ ఈ బెదిరింపులను ఖాతరు చేయడం లేదు. 'గ్రీన్‌లాండర్లదే గ్రీన్‌లాండ్' అని స్పష్టం చేశారు. అయితే ఈ విషయంలో ట్రంప్ అస్పష్టంగా ఉంటున్నారు. గత వారం పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రీన్‌లాండ్ విషయంలో మిలిటరీ బలప్రయోగం కానీ, కొనుగోలు చేసి తమ దేశంలో చేర్చుకోడానికి కానీ తాము ప్రయత్నించబోమని పేర్కొన్నారు. గ్రీన్‌లాండ్ ద్వీపానికి ఒకవైపు అట్లాంటిక్, మరోవైపు ఆర్కిటిక్ జలాలు చుట్టుముట్టి ఉన్నాయి. వాతావరణ మార్పులకు, భూతాపానికి, ఆర్కిటిక్ సముద్రంలోని హిమానీ నదులు, మంచు ఫలకలు కరుగుతుంటాయి. ఫలితంగా నౌకారవాణాకు కొత్తమార్గాలు ఏర్పడుతుంటాయి. ఇది వాణిజ్యం బాగా విస్తరించడానికి దోహదం చేస్తుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో ఆర్కిటిక్ జలాల్లో నూతన నౌకా రవాణా మార్గాలను అభివృద్ధి చేయడానికి రష్యా, చైనా దేశాలు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఉత్తర సముద్ర మార్గంలో సహకారం పెంపొందించుకోడానికి ఈ రెండు దేశాలు గత నవంబరులో సబ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. స్కాండినేవియా సమీపాన గల బారెంట్స్ సముద్రం నుంచి అలస్కా సమీపాన గల బెరింగ్ జలసంధి వరకు ఈ మార్గం 5600 కిలోమీటర్ల పొడవునా విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో రష్యా చైనా సహకార ఒప్పందం పెద్ద సవాలు కావడంతో గ్రీన్‌లాండ్‌ను చేర్చుకోవడం అమెరికాకు తప్పనిసరి అవుతోంది. దీని ద్వారా ఆ ప్రాంతంలో అమెరికాకు గట్టి నియంత్రణ ఏర్పడుతుంది. ఈ వ్యూహాత్మక జలాల్లో ఎవరు రవాణా సాగించాలో ఎవరు ఆపరేట్ చేయాలో నిర్ణయించే అధికారం అమెరికాకు కలుగుతుంది. ఇంతేకాకుండా ఈ గ్రీన్‌లాండ్ ద్వీపంలో అపురూప ఖనిజాలు సమృద్ధిగా ఉన్నాయి. 2025 ఒక సర్వే ప్రకారం 35 కీలకమైన ఖనిజాల్లో 25 ముడి ఖనిజాలు గ్రీన్‌లాండ్‌లో నిక్షిప్తమై ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల్లో ఈ ఖనిజాలను వినియోగిస్తారు. 28,000 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉండే గ్రీన్‌లాండ్ మంచు ఫలకలు కరుగుతుండడంతో చమురు, గ్యాస్, ఇతర కీలకమైన ఖనిజాలను తవ్వితీయడం సులువవుతుంది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం మీద చైనా కీలకమైన ఖనిజాల ఎగుమతి, ఉత్పత్తిదారుగా ఉంటోంది. గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేయగలిగితే చైనాకు అమెరికా గట్టిపోటీ ఇవ్వగలుగుతుంది. పనామా కాలువను కెనడాను తమ అధీనంలోకి తెచ్చుకోడానికి ఎంతకైనా కొనుగోలు చేయడానికి అమెరికా సిద్ధమేనని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఇవన్నీ అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతకు దోహదం చేస్తాయి. దేశాల సార్వభౌమత్వాన్ని గ్రీన్‌లాండ్‌తో సహా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో పేర్కొన్న మొట్టమొదటి ప్రమాణానికి అమెరికా గండికొడుతోంది. అలాగే నాటో ఒప్పందానికి వ్యతిరేకంగా వెళుతోంది. ఐక్యరాజ్యసమితి పొందుపరిచిన సముద్ర పరిరక్షణ చట్టం మేరకు ప్రపంచ దేశాలన్నిటికీ సమాన వినియోగ హక్కు కల్పించేవిగా ఆర్కిటిక్ జలాలు ఉంటున్నాయి. ఇప్పుడు అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ పాలసీలు అంతర్జాతీయ రాజకీయాల వెనుకఉన్న నిజమైన అరాచక స్వభావాన్ని తెరపైకి తీసుకు వస్తున్నాయి.